ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -235 | పేజీలు - 12 | వెల - 03/- | శుక్రవారం 5 డిసెంబర్ 2025

# చిరకాల మిత్రునికి ఆత్మీయ స్వాగతం

## భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ

ఇరువురు నేతలు కలసి ప్రధాని నివాసానికి చేరిక

నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు





న్యూఢిల్లీ, **డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)**
రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. దిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021మిగతా 2లో...



# ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు

## చిత్తూరు పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

గుర్తింపు కోసం నేను పనిచేయను..

ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా.

నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత





చిత్తూరు,, **డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)**
గుర్తింపు కోసం నేను పనిచేయను.. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా. నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి డీడీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా కొత్త డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో మిగతా 2లో...

# లోక్‌సభలో హెల్త్ సెక్యూరిటీ బిల్లు

ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ



న్యూఢిల్లీ,**డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)**
లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఒకటి ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు మిగతా 2లో...




# ఎన్నికల ప్రక్రియ, రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేం

## : తెలంగాణ హైకోర్టు

రిజర్వేషన్‌లపై దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ

సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికలు నిర్వహించబోమన్న ఎన్నికల సంఘం

**డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని రాష్ట్ర హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారణ జరిపిన హైకోర్టు, ఈరోజు తీర్పును వెలువరించింది.
మిగతా 2లో...

# కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు..

పుతిన్ పర్యటనకు ముందు కలకలం

విదేశీ ప్రతినిధులతో ప్రతిపక్ష నేత భేటీని కేంద్రం అడ్డుకుంటోందంటూ ఆరోపణ

ప్రభుత్వం అభద్రతాభావంతో ఇలా వ్యవహరిస్తోందన్న రాహుల్ గాంధీ


2లో.

# చంద్రబాబు పాలనలో రైతుల అధోగతి

## సేవ్ ఆంధ్రా కార్యక్రమంలో వైఎస్ జగన్

వ్యవసాయాన్ని దండగలా మార్చారు

మొంథా తుపాన్ బాధిత రైతులకు మొండిచేయి

మా హయాంలో రైతులకు ఉచితీ బీమా అమలు

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై అప్పడో మాట..ఇప్పుడో మాట



అమరావతి, **డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)**నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని మిగతా 2లో...

# బాలు, రోశయ్యలు ఒక ప్రాంతానికి చెందిన వారు కాదు

## మహేశ్ కుమార్ గౌడ్

రవీంద్ర భారతిలో బాలు విగ్రహం ఉంటే తప్పేమిటని ప్రశ్న

దేవుళ్ల విషయంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి


2లో.

# ఆరు కంపెనీలకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు

## రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం

పెట్టుబడులపై పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ

సిఐఐ సదస్సుకు ముందు తరవాత 50శాతం

చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం

వివరాలు వెల్లడించిన మంత్రులు భరత్, దుర్గేశ్



అమరావతి, **డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)**
ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. 2లో...

# ఎస్ఐపీబీ సమావేశంలో 31 కంపెనీలకు గ్రీన్ సిగ్నల్

## పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి నారా లోకేశ్




**అమరావతి, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో 31 కంపెనీల పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.మిగతా 2లో...

# అమరావతిలో ప్రతి భవనం ఓ అద్భుతంలా ఉండాలి

## అమరావతిని క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

గవర్నర్ నివాసం, జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణాలకు ఆమోదం

మౌలిక వసతుల కోసం రూ.7,380 కోట్ల నాబార్డు రుణానికి అంగీకారం



అమరావతి, **డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)**
రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఒక 'క్రియేటివ్ సిటీ'గా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో నిర్మించే ప్రతి భవనం ప్రత్యేకంగా, విలక్షణంగా ఉండాలని, పచ్చదనంతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు.
మిగతా 2లో...

# చంద్రబాబు పాలనలో రైతుల అధోగతి

(మొదటి పేజి తరువాయి)
వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు.పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసినట్లు బిల్డప్‌ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌పుట్ సబ్సీడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌పుట్ సబ్సీడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ఎన్నికల ముందు ఏమన్నారు?.. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారంటూ వైఎస్ జగన్ నిలదీశారు. విశాఖలో ఉక్కుకు గనులు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేశామని.. మా హయాంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపేశాం అని వైఎస్ జగన్ వివరించారు. ఉక్కు కార్మికులపై పీడీ యాక్ట్ పెట్టి లోపల వేస్తాడట..! అంటూ చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ఎస్‌ఏఐఎల్‌కు సొంత గనులున్నాయి. ఆర్‌ఐఎన్‌ఎల్‌కు సొంత గనులు లేవు. ఎస్‌ఏఐఎల్, ఆర్‌ఐఎన్‌ఎల్‌కు తేడా ఇదే. విశాఖ స్టీల్‌కు సొంత గనులు లేకే నష్టాలు. మిట్టల్‌కు సొంత గనులు ఇవ్వాలని బాబు అంటాడు. కానీ విశాఖ స్టీల్‌కు మాత్రం సొంత గనులు అడగరు. ప్రైవేట్‌కు గనులు అడుగుతారు కానీ.. ప్రభుత్వ ప్లాంట్‌ను పట్టించుకోరని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్ ఇచ్చేశామంటూ నిసిగ్గుగా చంద్రబాబు అబద్దాలు ఆడుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసింది గాడిదలను కాయడానికా? అంటూ మండిపడ్డారు. రైతులకు కూటమి ఇచ్చిన ప్రతిమాట అబద్ధమన్న వైఎస్ జగన్.. ఉచిత బస్సు ప్రయాణం కొంతమందికే, కొన్ని బస్సులు పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబు నుంచి గోబెల్స్ పాఠాలు నేర్చుకోవాలి. గోబెల్స్‌కు చంద్రబాబే టీచర్‘ అంటూ వైఎస్ జగన్ చురకలు అంటించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తామన్నారు. ఏమైంది?. రెండేళ్లలో ఒక్కొక్కరికి రూ. 72 వేలు ఇవ్వాలి ఏమైంది?. ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా రూ. 1500 ఇస్తామన్నారు. రెండేళ్లలో రూ.18 వేలు ఇవ్వాలి.. ఇచ్చారా?. బీసీలకు 50ఏళ్లకే పెన్షన్ అన్నారు.. ఇచ్చారా?. చంద్రబాబు ఈ-క్రాప్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీసీఎస్‌వోతో మేం ఒకటినే జీతాలు ఇచ్చేలా చేశామని.. చంద్రబాబు హయాంలో ఏపీసీవోఎస్‌ను నీరుగార్చారంటూ దుయ్యబట్టారు. ఏపీసీవోఎస్‌లో రెండు, మూడు నెలలకు కూడా జీతాలు లేవు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కేవలం ఒక డీఏ మాత్రమే ఇచ్చారు. ఒక డీఏ కూడా వాయిదాల్లో ఇస్తారంట. రిటైర్డ్ అయ్యాక ఎరియర్స్ ఇస్తామన్నది బాబు ప్రభుత్వమే. ఎన్నికల్లో ఇచ్చిన పీఆర్సీ హామీ ఇప్పటికీ లేదని అంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు. పీఆర్సీ ఛైర్మన్ కూడా లేదు. జీతాలు పెరగొద్దని పీఆర్సీ ఛైర్మన్‌ను నియమించలేదు. పీఆర్సీ లేదు.. ఐఆర్ లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.31 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

# ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు

(మొదటి పేజి తరువాయి)
77 డీడీవో ఆఫీసులను ప్రారంభించాం అని, విస్తృతంగా ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు ఉపయోగపడుతాయన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయి పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ప్రభుత్వం కేంద్రానికి బలం అయ్యింది. కార్యకర్తలకు గుర్తింపు కష్టపడితే వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి ఇంటిలో పదోన్నతులపై ఎంతో ఆసక్తి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులనేది చాలా కీలకం. ఉద్యోగుల పాత్ర తెలుసు కాబట్టి పదివేల మంది ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించాం. గోంతు లేని వారికి మనం గోంతు అవ్వాలి, వారికోసం బలంగా నిలబడాలి. జీవితంలో రిస్క్ తీసుకుంటునే విజయం సాధించగలం. అది కూటమి ప్రభుత్వం చేసి చూపించింది. 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం అధికారికంలో ఉంటుంది. గత ఇరవై సంవత్సరాలలో కోట్లాది రూపాయల ఎర్రచందనం తరలించి సోమ్ము చేసుకున్నారు. 2008 నుండి రాజకీయాల్లో ఉన్నాను.. చంద్రబాబు లాంటి వారిని కుప్పం రాకుండా అడ్డుకున్నారు. ఎప్పుడూ కూడా ధైర్యాన్ని కోల్పోకుడదు.. ప్రజలు అన్నింటిని దైర్యంగా ఎదుర్కొవాలి. కూర్చుని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరుతాయి. జనసేన కార్యకర్తలకు పరిపాలన పరంగా అనుభవం లేకపోవచ్చు కాని సమాజం కోసం కసిగా పనిచేస్తారు. పార్టీ పరంగా ప్రతి నియోజకవర్గంలో ఓ కమిటి ఎర్పాటు చేస్తాం’ అని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠానికి ఐటీ వింగ్ ఏర్పాటు చేశాం‘అని పవన్ అన్నారు.చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లా పర్యటన నిమిత్తం గురువారం ఉదయం 10.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు,పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, అరవ శ్రీధర్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్యనాయుడు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాసరావు, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. విమానాశ్రయం వెలుపల ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఉదయం 10.40 గంటలకు రోడ్డు మార్గాన చిత్తూరు జిల్లాకు బయల్దేరి వెళ్ళారు.

# ఆరు కంపెనీలకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు

(మొదటి పేజి తరువాయి)
నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి‘ అని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యా నించారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్. ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ఈ 18 నెలల్లో ఇచ్చామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు.రూ.20,440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని అన్నారు. 26 సంస్థలు తమ యూనిట్ల ఏర్పాటుకు అంగీకరించాయని వివరించారు. విశాఖ సమ్మిట్ ద్వారా 50వేల ఉద్యోగాలు వస్తాయని భావించామని అన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎర్లీబర్డ్ ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంవోయూలు సరైన దిశలో అమలు చేయడానికి సీఎం, మంత్రివర్గ ఉపసంఘం, మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిని వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో ప్రెజంట్ చేయడానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇన్నిపెట్టుబడులు రావడానికి కారణం తమ ప్రభుత్వానికి పెరిగిన క్రెడిబిలిటీనే కారణమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

# అమరావతిలో ప్రతి భవనం ఓ అద్భుతంలా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)
గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదముద్ర వేసింది. రాజధాని భవనాల డిజైన్ల కోసం గతంలోనే విస్తృతమైన అధ్యయనం చేశామని సీఎం గుర్తుచేశారు.
అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయమైన ‘లోక్ భవన్’ నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. ఈ భవనాన్ని రూ.169 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. అదేవిధంగా, రూ.165 కోట్ల అంచనా వ్యయంతో ఏపీ జ్యుడీషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. వీటితో పాటు 2024-25 వార్షిక గణాంకాల నివేదికలను కూడా అథారిటీ ఆమోదించింది. రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాబార్డు నుంచి రూ.7,380 కోట్ల భారీ రుణాన్ని స్వీకరించేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని సీఆర్డీఏ అథారిటీ అంగీకారం తెలిపింది. ఈ-3 సీడ్ యాక్సెస్ రహదారిని జాతీయ రహదారి-16తో అనుసంధానించే పనుల కోసం రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.
తెలుగువారి ఆత్మగౌరవాన్ని, వైభవాన్ని చాటిచెప్పేలా నీరుకొండ వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది కేవలం ఒక విగ్రహంగా కాకుండా, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల జీవిత విశేషాలు, రాష్ట్ర వనరులను ప్రతిబింబించే ఒక చారిత్రక కట్టడంగా నిలవాలన్నారు. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉత్తమ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇది తెలుగు ప్రజలందరి ప్రాజెక్టుగా, వారి భాగస్వామ్యంతోనే నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.
ప్రస్తుతం రాజధాని పరిధిలో 85 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభుత్వ భవనాలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల నివాస సముదాయాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువు కంటే ముందే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సీఆర్డీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తులకు, న్యాయాధికారులకు డి.ఏ పెంపు.

**పదవీ విరమణ చేసిన వారికి కూడా డి.ఏ పెంపు.**

**55%నుండి 58%కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన న్యాయ శాఖ.**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.**

**అమరావతి డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర న్యాయశాఖ లేఖలను అనుసరించి హైకోర్టు న్యాయమూర్తులకు, న్యాయాధికారులకు, పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు, న్యాయాధికారులకు, కుటుంబ పింఛనర్లకు డి.ఏ ను 55% నుండి 58% కు పెంచుతూ రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పెంపు 01-07-2025 నుండి అమల్లోకి వస్తుందని మంత్రి ఫరూక్ తెలిపారు.



# చిరకాల మిత్రునికి ఆత్మీయ స్వాగతం

(మొదటి పేజి తరువాయి)
డిసెంబరులో పుతిన్ చివరిసారి దిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢిల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎన్నికల ప్రక్రియ, రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేం

(మొదటి పేజి తరువాయి)
పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని ప్రాంతాల్లో సైతం ఆయా కులాలకు వార్డు మెంబర్లు, సర్పంచ్ రిజర్వేషన్లు కేటాయించారని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచ్ రిజర్వేషన్లు కేటాయించడంలో పొరపాట్లు జరిగాయని వారు పేర్కొన్నారు.రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులాల వ్యక్తులు లేకపోతే ఎన్నికలు నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలియజేసింది. ఎన్నికల సంఘం చేసిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. అనంతరం పిటిషన్లపై విచారణను ముగించింది.

## ఎస్ఐపీబీ సమావేశంలో 31 కంపెనీలకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా లోకేశ్ అధికారులకు కీలక సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టే ప్రతి కంపెనీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, “పరిశ్రమల ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. ప్రభుత్వ, కంపెనీల సమయం వృథా కాకుండా ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి” అని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆమోదం పొందిన 31 కంపెనీల ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పాల్గొనగా, మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్‌గా హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మొత్తంగా ఇప్పటి వరకు 13 సార్లు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా 7,62,148 ఉద్యోగాలు రానున్నాయి. గురువారం జరిగిన 13వ ఎస్ఐపీబీ సమావేశంలో ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలను అందుకోనున్న ఆరు కంపెనీలతో సహా మొత్తంగా 31 కంపెనీలకు ఆమోదం లభించింది.

## లోక్‌సభలో హెల్త్ సెక్యూరిటీ బిల్లు ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ

(మొదటి పేజి తరువాయి)
పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. కాగా, ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ప్రభుత్వం ధూమపానం చేసేవారిపై పన్ను విధిస్తుంటే.. ఢిల్లీ గాలి మాత్రం మరింత విషపూరితంగా ఉందని సిపిఐ(ఎం) ఎంపీ శివదాసన్ ఎద్దేవా చేశారు. దీనిపై ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే స్పందించారు. ఈ బిల్లుని తేవడం మంచిదే కానీ.. సెస్ రూపంలో పన్నులు ఎందుకు వసూలు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. దీని ద్వారా పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుంది. కానీ ఈ ఆదాయం రాష్ట్రాలకు అందదు అని కేంద్రంపై ఆమె ఆరోపించారు. బిల్లు చర్చ సందర్భంగా బీడి మాత్రం 40 శాతం స్లాబ్‌లోకి వెళ్లలేదు. 28 శాతం స్లాబ్ లేనందున బీడి 18 శాతం శ్లాబ్ కిందకి వచ్చింది అని నిర్మలా సీతారామన్ అన్నారు.

# కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు..

**పుతిన్ పర్యటనకు ముందు కలకలం**

**విదేశీ ప్రతినిధులతో ప్రతిపక్ష నేత భేటీని కేంద్రం అడ్డుకుంటోందంటూ ఆరోపణ**

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. విదేశీ ప్రతినిధులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతతో సమావేశం కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్, గతంలో విదేశీ ప్రతినిధులు దేశానికి వస్తే ప్రతిపక్ష నాయకుడితో సమావేశమవడం ఒక సంప్రదాయంగా ఉండేదని గుర్తుచేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ఈ పద్ధతి కొనసాగిందని తెలిపారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టిందని ఆరోపించారు.“విదేశీ ప్రతినిధులతో మమ్మల్ని కలవకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రతిపక్ష నేతతో మాట్లాడొద్దని వారికి సూచిస్తోంది. ప్రభుత్వం తన అభద్రతాభావం కారణంగానే ఇలా చేస్తోంది” అని రాహుల్ పేర్కొన్నారు. ఈ దేశానికి కేవలం ప్రభుత్వమే కాదని, ప్రతిపక్షం కూడా ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. జాతీయ అంశాలపై ప్రతిపక్షాల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని సూచించారు. ప్రధాని మోదీ, విదేశాంగ శాఖ దీనికి అనుమతించడం లేదని ఆయన స్పష్టం చేశారు.
రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇవాళ సాయంత్రం భారత్‌కు రానున్నారు. ఆయనకు ప్రధాని మోదీ విందు ఇవ్వనున్నారు. శుక్రవారం ఇరు దేశాల మధ్య అధికారిక సమావేశం జరగనుంది. ఈ కీలక పర్యటనకు ముందు రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ద

## బాలు, రోశయ్యలు ఒక ప్రాంతానికి చెందిన వారు కాదు -మహేశ్ కుమార్ గౌడ్

**రవీంద్ర భారతిలో బాలు విగ్రహం ఉంటే తప్పేమిటని ప్రశ్న**

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ప్రాంగణంలో దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఉంటే తప్పేమిటని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య, ఎస్పీ బాలు ఒక ప్రాంతానికి చెందిన వారని అన్నారు. ఈ దేశానికి వారు ఒక సంపద అని వ్యాఖ్యానించారు. కాబట్టి బాలు విగ్రహాన్ని రవీంద్ర భారతిలో పెట్టడంలో తప్పేమి లేదని అన్నారు.తెలంగాణ సెంటిమెంట్‌తో మరోసారి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. దేవుళ్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన సామెతను రాజకీయం చేయడం తగదని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ కోసమే పనిచేస్తున్నట్లున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రిపబ్లిక్
శుక్రవారం 5 డిసెంబర్ 2025

# తహసీల్దార్ ఆఫీస్ ముందే 'గుడిసె' వేసి నిరసన

## -బాధితురాలికి వారం రోజుల్లో న్యాయం చేస్తా -హామీఇచ్చిన తహసీల్దార్





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 4,(రిపబ్లిక్ న్యూస్):**
సామాజిక వెలివేతకు గురై, నిలువ నీడలేక ఇబ్బంది పడుతున్న ఓ దళిత మహిళకు న్యాయం చేయాలంటూ ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య ఆధ్వర్యంలో బాధితురాలితో కలిసి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన దళిత మహిళ గోవిందమ్మ కుమారుడు వేరే కులానికి చెందిన మహిళను వివాహం చేసుకోవడంతో గ్రామంలో ఘర్షణలు తలెత్తాయి. దీంతో గ్రామస్తులు అన్ని గోవిందమ్మను స్తంభానికి కట్టివేసి వివస్త్రణ చేసి ఆ కుటుంబాన్ని వెలివేయగా, శాంతిభద్రతల సమస్యల దృష్ట్యా రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు ఆమెను గ్రామానికి వెళ్ళకుండా ఆదేశించారు. గ్రామానికి వెళ్లలేని



పరిస్థితిలో ఉన్న తనకు నివసించేందుకు ప్రత్యామ్నాయంగా స్థలం చూపించాలని గోవిందమ్మ అధికారుల చుట్టూ తిరగడంతో, స్పందించిన జిల్లా కలెక్టర్ ఆమెకు ఎమ్మిగనూరులో నివాస స్థలం మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.
?అయితే, కలెక్టర్ ఆదేశించి రోజులు గడుస్తున్నా తహసీల్దార్ స్థలం కేటాయింపులో జాప్యం చేస్తుండటంతో గోవిందమ్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎక్కడ ఉండాలో అర్థం కావడం లేదని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ సమత సైనిక్ దళ్ నాయకుడు రంగన్న ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోనే గుడిసె వేసి నివసించేందుకు సిద్ధమవడంతో అక్కడ కాసేపు గందరగోళం నెలకొంది. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు తహసీల్దార్ శేషఫణి ఆందోళనకారులతో మాట్లాడి, గోవిందమ్మకు వారం రోజుల్లోగా నివాస స్థలం కేటాయిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో బాధితులు తమ ఆందోళనను విరమించారు. కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్ రాయలసీమ నాయకులు పరమేష్ గోవిందు వెంకటేష్ రంగస్వామి నవ్యంధ్ర ఎమ్మార్పీఎస్ చార్లెస్ బతుకమ్మ తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలి

## పి.దుర్గా భవాని, మాజీ కార్పొరేటర్

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 4,(రిపబ్లిక్ న్యూస్):**
మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే మరణించిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియమాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని ఏపీ మహిళా సమాఖ్య, ఏపీ మహిళా సమైక్య,మాజీ కార్పొరేటర్ పి దుర్గా భవాని తెలిపారు. ఏఐటియుసి,ఐఎఫ్టియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు 18వ రోజుకు చేరిన సందర్భంగా ఏపీ మహిళా సమైక్య, మాజీ కార్పొరేటర్ దుర్గ భవాని మాట్లాడుతూ కార్మికులతో పని చేయించుకుని చనిపోయిన తర్వాత వారి కుటుంబాల ఆదుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులకే ఉంటుందని అలాంటి అధికారులు వారిని పట్టించుకోకుండా రోడ్డుకు ఈడిచడం చాలా దుర్మార్గమని కాపాడి తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి వారి కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు ఇవ్వాలని ఆమె తెలిపారు. తాను కార్పొరేటర్ గా ఉన్న సమయంలో విజయవాడ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ కార్మికులు



పనిచేస్తూ మరణించిన వారి పట్ల పోరాటం చేసి వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించానని ఆమె గుర్తు చేశారు. కాబట్టి తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి చనిపోయినటువంటి 13 మంది కుటుంబ సభ్యులను విధుల్లో తీసుకోవాలని లేని పక్షంలో ఏపీ మహిళా సమైక్య పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని ఆమె తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాజు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు పట్టణ కార్యదర్శి విజయేంద్ర, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఎల్లప్ప శివకృష్ణ, ప్రతాప్, హరి ప్రసాద్, రామకృష్ణ, ఇమానీలు, మునేంద్ర, లక్ష్మన్న, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు

# లెదర్ సొసైటీ షేర్ హెూల్డర్స్ న్యాయం జరగాలని రిలే నిరాహార దీక్ష

## -2వ రోజున జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం నాయకులు మద్దతు





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 4,(రిపబ్లిక్ న్యూస్):**
నియోజకవర్గంలో ఎమ్మిగనూరు టౌన్ నందు గత 70 సంవత్సరముల నుంచి ఎమ్మిగనూరు టౌన్ లోన వైఎంసీ వాళ్లు లెదర్ సొసైటీని కలగట్ల రోడ్డు నందు దళితులకు ఏర్పాటు చేసి దాదాపు 200 మంది దళితులను షేర్ హెూల్డర్స్ గా తీసుకొని షేర్ హెూల్డర్స్ కు ఒక్క రూపాయి కూడా సాయం చేయకుండా, సొసైటీ చైర్మన్ రఘునాథ తారకేస్ లు మోసం చేయడంతో గత నెలలో స్థానిక ఎమ్మెల్యే గారికి ఎమ్మార్వో గారికి అర్జీ ఇచ్చినప్పటికీ షేర్ హెూల్డర్స్ కు న్యాయం చేయకుండా సొసైటీ యాజమాన్యం ఇతర నాయకులను డబ్బులతో మేనేజ్ చేస్తూ లెదర్ సొసైటీ బాధితులను తుంగలో తొక్కుతుంటే నేడు ఎమ్మిగనూరు టౌన్ సోమప్ప సర్కిల్ నందు షేర్ హెూల్డర్స్ రిలే నిరాహార దీక్షను రెండవ రోజు ప్రారంభించడంతో షేర్ హెూల్డర్స్ కు మద్దతుగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు మాదిగలు పూలమాలవేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం ఎమ్మిగనూరులో లెదర్ సొసైటీని ఉన్నాగాని లేనట్లుగా అగ్రకులాలు సొసైటీ చైర్మన్ లుగా ఉంటూ షేర్ హెూల్డర్స్ ను బతికిన వారిని చనిపోయినట్లు చనిపోయిన వారిని బతికినట్లు చిత్రీకరించి కోట్ల రూపాయలు దన్నుకుంటున్నారు. ఈ లెదర్ సొసైటీ దళితులకు న్యాయం జరగడానికి రోజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ మండల కార్యవర్గం వచ్చి మద్దతు తెలుపుతామని మాట్లాడి, ఈ లెదర్ సొసైటీ బాధితులకు లెదర్ సొసైటీ ఓపెన్ చేయించి ఉపాధి అయిన చూపించాలి, ఆర్థిక పరిహారమనందించాలి లేదా ఒక్కొక్కరికి 10 సెంట్లు స్థలమైన ఇచ్చేంతవరకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ పోరాటం ఎమ్మిగనూరు టౌన్ నుండి అమరావతి రాజధాని వరకు పోరాడుతామని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో లెదర్ సొసైటీ బాధితులు న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు సామెల్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూ లచింత గ్రామ అధ్యక్షుడు పోతురాజు భాస్కర్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ నాయకులు మల్లికార్జున,చంటి,బుజ్జన్న మరియు షేర్ హెూల్డర్స్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరి పోలీస్ స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ చేసిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

## కేసుల దర్యాప్తు, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై కీలక సూచనలు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గురువారం చిప్పగిరి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసి స్టేషన్ రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసుల ప్రగతి, నిందితుల అరెస్టు వివరాలు, దర్యాప్తు స్థితిగతులు వంటి అంశాలపై ఫైళ్లను సూక్ష్మంగా పరిశీలించారు.ఎస్పీ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై విచారణ జరిపి, డ్రంకెన్ డ్రైవింగ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నేరాలపై కఠినంగా తనిఖీలు





నిర్వహించి, కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే ప్రాపర్టీ సంబంధిత కేసులను త్వరితగతిన చేధించి, రికవరీలు చేపట్టాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో నమ్మకం పెంచాలని సూచించారు. స్టేషన్‌ను ఆశ్రయించే బాధితులకు తక్షణ పరిష్కారం అందించాలనేది ఆయన ముఖ్య ఆదేశం.సైబర్ నేరాల నివారణ, మహిళల చట్టాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కూడా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, డీసీఆర్బీ సీఐ గుణశేఖర్ బాబు, చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, ట్రైనీ ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన మహా సభ జయప్రదం చేయండి

## -బిజెపి నాయకులు పిలుపు

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 4,(రిపబ్లిక్ న్యూస్):**
మండలకేంద్రంయైన నందవరంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ అధ్యక్షతన ఎమ్మిగనూరు నియొజకవర్గం బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు సమావేసం ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా గురురాజ్ దేశాయ్ మరియు



దయాసాగర్ మాట్లాడుచూ ఈ నెల 13 వ తారికున ఎమ్మిగనూరు పట్టణంలోని తేరుబజారులో జరుగు హిందు సమ్మేళనం మహాసభ కార్యక్రమానికి సంబందించిన ఏర్పాట్లగురించి అలాగే ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని హిందువులయొక్క ఐక్యతను చాటాలని హిందు బంధువులందరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎల్ సి కలువ చైర్మన్ రామన్నగౌడు, బిజెపి జిల్లా మాజి ఉపాధ్యక్షుడు బి ఎల్ నారాయణ, ఎమ్మిగనూరు పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి రాంచరణ్, కురువ బడే సాబ్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి, గాజుల సురేంద్ర 29 వార్డు ఇంచార్జీ, కాసిం నాయుడు 6వ వార్డు ఇంచార్జ్, మజార లోకేష్ మాజీ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు, ఎస్ సి కాలనీ బిజెపి నాయకులు కె శివ, డానియల్ మరియు బిజెపి సొషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్ పాల్గోన్నారు.

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రాష్ట్రస్థాయి పోటీల్లో కేఎంసీ ఫుట్‌బాల్ జట్టు రన్నర్స్‌అప్

## విజయాన్ని సాధించిన విద్యార్థులకు

## ఎ.డి.ఎం.ఇ - కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ అభినందనలు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)** డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 27వ మెడికల్ మరియు డెంటల్ అంతర్‌కళాశాల క్రీడా పోటీల్లో కర్నూలు మెడికల్ కాలేజ్ (కేఎంసీ) ఫుట్‌బాల్ జట్టు రన్నర్స్‌అప్‌గా నిలిచింది. 29-11-2025 నుండి 30-11-2025 వరకు రాజమండ్రిలోని జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో నిర్వహించిన ఈ పోటీల్లో కేఎంసీ విద్యార్థులు ఫైనల్ వరకు విజృంభించి చివరకు రెండో స్థానాన్ని సాధించారు.వైద్యవిద్యతో పాటు క్రీడల్లోనూ కేఎంసీ విద్యార్థులు రాణిస్తున్నందుకు ప్రిన్సిపల్ %ద% ఎ.డిఎం.ఇ డాక్టర్ చిట్టి నరసమ్మ సంతోషం వ్యక్తం చేసి జట్టు సభ్యులను అభినందించారు. పోటీల విజయానికి సహకరించిన ఫిజికల్ డైరెక్టర్స్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులను కూడా ఆమె ప్రశంసించారు.ఈ రాష్ట్రస్థాయి క్రీడల్లో ఫుట్‌బాల్ విభాగంలో 22 కాలేజీలు, వాలీబాల్‌లో 32 కాలేజీలు, చెస్‌లో 23 కాలేజీలు పాల్గొన్నాయి. ఫుట్‌బాల్ ఫైనల్లో విన్నర్స్‌గా రాజమండ్రి జట్టు నిలవగా, కేఎంసీ జట్టు రన్నర్స్‌అప్‌గా నిలిచింది.విజయంతో తిరిగిన విద్యార్థులు, జట్టు సహకరించిన సిబ్బంది కలిసి ప్రిన్సిపల్‌ను కలుసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ వైస్ చైర్మన్ డా. విద్యాసాగర్, మెడిసిన్ హెచ్ఓడీ డా. శ్రీరాములు, సభ్యులు. డా.విజయశంకర్, డా. సోమశేఖర్, డా. విజయ్ బాబు, డా. ప్రవీణ, ఫిజికల్ డైరెక్టర్స్ రామకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.ద

# రోడ్డు ప్రమాదాల పై అవగాహన పెంచుతాం







**చిప్పగిరి, డిసెంబర్, 4,( రిపబ్లిక్ న్యూస్)** రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచుతామని ప్రమాదాలు జరగకుండా అవగాహన పెంచుతారని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు, గురువారం సాయంత్రం చిప్పిగిరి పోలీస్ స్టేషన్ నందు వార్షిక తనిఖీ చేశారు,డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ పైప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు,కేసులు నమోదుచేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు, ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు, బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడువారిసమస్యలకు పరిష్కారం చూపాలన్నారు, సైబర్ నేరాలపై, మహిళల చట్టాల పైప్రజలకుఅవగాహనకల్పించాన్నరు, జిల్లాఎస్పీగారితోపాటుపత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య , ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి, డి సి ఆర్ బి సి ఐ గుణశేఖర్ బాబు, చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ యాదవ్ , ట్రైనీ ఎస్సై రాజు కుల్లాయప్ప, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కా రెడ్డి

## ఆదోని ప్రత్యేక జిల్లా డిమాండ్‌పై వివరాలు జిల్లాలో టిడిపి పరిస్థితిపై సీఎంకు పూర్తిగా నివేదిక





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)**కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో పార్టీ పరిస్థితిపై విపులమైన నివేదికను సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా టిడిపి బలపాటు, జరుగుతున్న కార్యక్రమాలు, నాయకుల మధ్య సమన్వయం వంటి అంశాలను వివరించారు. అంతేకాకుండా ఆదోని ప్రత్యేక జిల్లా డిమాండ్ నేపథ్యంలో, స్థానికంగా కొంతమంది నాయకులు చేపడుతున్న ఆందోళనలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయంపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,"ఇప్పటి వరకు ఈ అంశాన్ని ఎవరూ నా దృష్టికి తీసుకురాలేదు. ఎన్నికల ముందు ఆదోని ప్రత్యేక జిల్లాకు సంబంధించిన ఏమైనా హామీ ఇచ్చామా?" అని ప్రశ్నించారు.దీనికి జిల్లా అధ్యక్షుడు తిక్కా రెడ్డి ,"ఎన్నికల సమయంలో ఆదోని ప్రాంతంలో ఇలాంటి డిమాండ్ రాలేదు. అందువల్ల ఎలాంటి హామీ ఇవ్వలేదు" అని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, కర్నూలు జిల్లా మంత్రులు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, టిడిపి జోనల్%-%5 ఇన్‌చార్జి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, ఇతర పార్టీ కీలక నేతలతో కలిసి చర్చించి, స్పష్టమైన నివేదిక రూపంలో విషయాన్ని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు అని తిక్కా రెడ్డి పేర్కొన్నారు.ఈ సమావేశంలో తిక్కా రెడ్డి తో పాటు మంత్రాలయం నియోజకవర్గ నాయకులు చిన్న బసప్ప కూడా పాల్గొన్నారు.

# నిరుపేదలకు అన్నం పొట్లాలు పంపిణీ చేసిన బోలాశంకర్ సేవా సమితి.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 4 రిపబ్లిక్ న్యూస్.** గత ఆరు రోజులుగా దిత్వ తుఫాను ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైల్వే కోడూరు లోని రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల నిరుపేద కుటుంబాల వారు రోజువారి పనులకు వెళ్లలేక కడుపు నింపుకోవడానికి కష్టంగా ఉన్న ఈసమయంలో రైల్వే కోడూరు లోని రైల్వే స్టేషన్ వద్ద ఆ పరిసరాలలోని ప్రాంతాల పేదలకు భోలా శంకర్ సేవా సమితి అన్నం పొట్లాలు నీళ్ల బాటిల్లు గురువారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమం బోలా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మందల నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన అక్కడ ప్రజలతో మాట్లాడుతూ మీకు తెలిసిన ఎక్కడైనా నిరుపేదలు ఆకలి బాధతో ఉంటే మాకు తెలియజేయండి మా సహాయ సహకారాలు నిరుపేదలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాయని ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చెన్నం సెట్టి రమేష్ బుడిగి శివయ్య సర్పంచ్ వాన బాబు తన్నీరు ఆంజనేయులు పెనుకొండ సుబ్బారాయుడు .లక్ష్మయ్య చెనంశెట్టి పురుషోత్తం ఈశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో చండీ హెూమం





**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 04 రిపబ్లిక్ న్యూస్** శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో గురువారం చండీ హెూమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు .ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో వేద పండితులచే ఆలయంలోని అమ్మవారి సన్నిధానంలో గల ఉత్సవ విగ్రహం ముందు చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# అల్మాయిపేట్ గ్రామం నుంచి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బుడ్డోల్ల రవిశంకర్

## విజయం కాయంగా ప్రజల వినికిడి



**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 4( రిపబ్లిక్ న్యూస్)** సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో భాగంగా ఆదివారం నుంచి రెండో విడత ప్రక్రియ ప్రారంభం అయింది. ముందుగానే క్లస్టర్ వారిగా నోటిఫికేషన్ విడుదల చేసిన ఓటర్ జాబితా.. అనంతరం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ మూడు రోజులపాటు కొనసాగనుంది. ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామం నుండి బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బుడ్డోల్ల రవిశంకర్ నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు స్థానాలకు సంబంధించి వార్డ్ బరి లో నిలిచే అభ్యర్థులు సైతం వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ పత్రాలు సమర్పించిన వారితో పాటు పలువురు నాయకులు,గ్రామస్తులు ఉన్నారు. విజయం దిశగా దూసుకుపోతున్న బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బుడ్డోల్ల రవిశంకర్

# సాయి బాన్ పేట గ్రామం నుంచి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నాగిరెడ్డి

## విజయం కాయంగా ప్రజల వినికిడి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 4( రిపబ్లిక్ న్యూస్)** సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో భాగంగా ఆదివారం నుంచి రెండో విడత ప్రక్రియ ప్రారంభం అయింది. ముందుగానే క్లస్టర్ వారిగా నోటిఫికేషన్ విడుదల చేసిన ఓటర్ జాబితా.. అనంతరం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ మూడు రోజులపాటు కొనసాగనుంది. ఆందోల్ మండలం సాయిబాన్ పేట్ గ్రామం నుండి బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నాగిరెడ్డినామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు స్థానాలకు నాగిరెడ్డిసంబంధించి వార్డ్ బరి లో నిలిచే అభ్యర్థులు సైతం వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ పత్రాలు సమర్పించిన వారితో పాటు పలువురు నాయకులు,గ్రామస్తులు ఉన్నారు. విజయం దిశగా దూసుకుపోతున్న బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగిరెడ్డి

# ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**-కర్నూలు పోలీసుల ప్రత్యేక డ్రైవ్**

**రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)** హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడపడం ప్రమాదకరమని, ప్రజల ప్రాణసంకటాలను నివారించేందుకు హెల్మెట్ ధారణను తప్పనిసరి చేయాలనే లక్ష్యంతో కర్నూలు జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది భారీ ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ కొనుగోలు చేసి ధరించేలా సూచనలు చేస్తూ, రహదారి భద్రతపై విస్తృత ప్రచారం చేస్తున్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించేవారిపై తప్పనిసరి పరిస్థితుల్లో జరిమానాలు విధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు హెల్మెట్ ధారణ చేయకపోవడం వల్లనే జరుగుతున్నాయని, విలువైన ప్రాణాలను కాపాడుకోవడానికి హెల్మెట్ ఎంతో అవసరమని పోలీసులు ప్రజలకు వివరించారు. "హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తేనే సురక్షితం. ప్రతి ద్విచక్ర వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి" అని పోలీసులు సూచించారు.

# మొండి బకాయిదారులపై కొనసాగుతున్న కొరడా

**కర్నూలు నగరపాలక సంస్థ స్పెషల్ డ్రైవ్ -6 సంవత్సరాలుగా పన్నులు చెల్లింపులేని ఆస్తులపై కఠిన చర్యలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)** కర్నూలు నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించని మొండి బకాయిదారులపై అధికారుల కొరడా రెండో రోజూ కొనసాగింది. గురువారం కిడ్స్ వరల్డ్ సమీపంలోని నేషనల్ టీ స్టాల్ %6% స్వీట్ షాప్ పై రూ. 6.58 లక్షల బకాయిలను సీజ్ చేశారు. అలాగే గాయత్రి ఎస్టేట్లోని గీతాంజలి నర్సింగ్ కాలేజీ పై రూ. 5.53 లక్షల బకాయిలకు సంబంధించి ఈవిసిడీ నోటీసులు జారీ చేశారు.అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మొండి బకాయిదారులపై ప్రత్యేక వసూళ్ల డ్రైవ్ను అధికారులు కొనసాగిస్తున్నారు.అదనపు కమిషనర్ మాట్లాడుతూ6 సంవత్సరాలకు పైగా ఆస్తి పన్ను చెల్లించని వారు ఆర్.ఆర్. యాక్ట్ ప్రకారం ఆస్తి జప్తు చర్యలకు గురవుతారని తెలిపారు. నగరపాలక సంస్థకు ప్రస్తుతం రూ.130 కోట్ల పైగా బకాయిలు ఉండటం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. యజమానులు అందుబాటులో లేని పరిస్థితుల్లో అద్దెదారులకే నోటీసులు జారీ చేసి, అద్దెలో నుంచి మినహాయింపు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలో టాప్%-%100 మొండి బకాయిదారుల జాబితాను ప్రధాన కూడళ్లలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సిన బకాయిల వసూళ్ల కోసం లేఖలు పంపించామని, త్వరలో సంబంధిత శాఖల అధికారులను కలిసి చర్చిస్తామని చెప్పారు.నగర ప్రజలకు ఎప్పుడూ కేఎంసి సిటిజన్ ఫ్రెండ్లీగానే ఉంటుందని, అధిక పన్ను బకాయిలను తగ్గించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆస్తి పన్నుల్లో విస్తీర్ణం, పొరపాట్లు ఉంటే సవరించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఉండిన బకాయిల విషయంలో ఏమీ చేయలేమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, ఆర్ఐలు రాజు, శ్రీకాంత్, భార్గవ్, కె. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరికి రోడ్డు వేయ్యరా?

**అధికారులకు రాజకీయ నాయకులకు మోర.- పుల్లెల రమేష్ బాబు.**







**ఓబులవారిపల్లి డిసెంబర్ 4 రిపబ్లిక్ న్యూస్.** చినుకు పడితే నీటిమయం కాలు పెట్టాలంటే బురద భయం మండల కేంద్రం రైల్వే కోడూరు అంబేద్కర్ నగర్ దుస్థితి ఇది అనునిత్యం వందల సైకిళ్లు,ద్విచక్ర, ఫోర్ వీలర్స్, ట్రాక్కులు ఈ రోడ్డుగుండా వెలుతుంటాయి, కార్యాలయాలకు ఉద్యోగస్తులు మార్కెట్టుకుమహిళలు, స్కూళ్లకు, కాలేజీలకు విద్యార్థిని విద్యార్థులు వికలాంగులు,అంతేందుకు మండల అభివృద్ధి కార్యాలయానికి, మండల తహసీల్దారు కార్యాలయానికి, రోడ్లు భవనాలు, హౌసింగ్, సచివాలయలు, మరియు సివిల్ జ్యూడిషియల్ కోర్టు కు ఈ రోడ్డుగుండా వెలుతుంటారు ఇదెక్కడో కాదండి మండల కేంద్రాన్ని అభివృద్ధి, కోర్టు, పలు ప్రభుత్వ కార్యాలయాలకు కూతవేటు దూరంలోనే ఉంటుందని అయినారోడ్డుకు నోచుకోలేదని ఏపీజీ అండ్ బిసి డైరెక్టర్ పుల్లెల రమేష్ బాబు గురువారం ఆ ప్రాంత ప్రజలతో కలిసి ఆవేదన వ్యక్తం చేశారు వర్షం వస్తే ఈ రోడ్డుపై నీరు ఎక్కువ నిలిచిపోతుందని పాదాచార్యులు రోడ్డు సైడ్ నడవాలంటే ఆందోళనచెందు తున్నారని వారు నడిచి వెళుతున్న సమయంలో వాహనాలు వస్తే బురద నీళ్లు పాదాచారుల మీద పడుతున్నాయని ఈ ప్రాంతంలోని పేదలు దళితులు అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ఇక్కడ ఈ అంబేద్కర్ నగర్ కు సంబంధించి సరైన దారేలేదని స్కూలుకు కాలేజీలకు ఉద్యోగాలకు కూలి పనులకు వెళ్లాలంటే కష్టమైన పరిస్థితని ఈ గ్రామానికి ఒకే ఒక్క దారి ఉందని మరో దారి లేదన్నారు వృద్ధులు వికలాంగులు వెళ్లాలంటే ఇక చెప్పాల్సిన పనిలేదన్నారు అంబేద్కర్ నగర్లో ఈ వీధి నుండి వెళ్లాలంటే ఇది గ్రామంలోని మొదటి వీధి నుండి సివిల్ జుడిషియల్ కోర్టు దగ్గర నుండి రైల్వే స్టేషన్ రూట్ ,వాస్తవానికి మా ఊరికి దారి లేదు ఇది కేవలం పాత ఎంఆర్ఓ ఆఫీస్ దగ్గర ఉన్న రోడ్డు ఆ రోడ్డు ద్వారా వెళు తున్నమన్నారు ప్రజలు వర్షం వస్తే కాలు బయట పెట్టలేని అనాను కూల పరిస్థితి పూర్తిగా ఇక్కడ ఎదురౌతుందన్నారు గత పది సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి వైసీపీ హయాంలో మొరపెట్టుకున్న ప్రయోజనం లేకపోయిందని ఈ ఎన్ డి ఏ ప్రభుత్వంలోనైనా మాకు తప్పకుండా సహాయం దొరుకుతుందని ఉమ్మడి జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి దగ్గరికి గ్రామ ప్రజలను తీసుకు వెళ్ళినప్పుడు ఆయన గ్రామస్తుల బాధను చూసి స్పందించి సంబంధిత అధికారులకు చెప్పి అతిత్వరలోనే రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు, ఆ రోడ్డు కొరకు వేయికళ్లతో ఎదురుచూస్తు న్నమన్నారు.

# విద్యా వేతనం విభాగంలో సిబ్బందిపై విచారణ జరపండి

**నియమించిన వ్యక్తిపై అనేక ఆరోపణలు ఉన్నాయి**

**తక్షణమే తొలగించి విచారణ చేపట్టండి**

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్**



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 04, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో విద్యావేతనం విభాగంలో పనిచేస్తున్న వ్యక్తి పై అనేక ఆరోపణలు ఉన్నాయని, తిరిగి ఆయన్ని నియమించడాన్ని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ తప్పు పట్టింది. సదరు వ్యక్తిని వెంటనే తొలగించి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీకు ఏఐఎస్ఏ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన మాట్లాడుతూ కళాశాల నందు విద్యావేతనం విభాగం నందు పని చేస్తున్నటువంటి వ్యక్తిపై అనేక ఆరోపణలున్నాయన్నారు. విద్యార్థులకు సంబంధించిన విద్యావేతనం వాటిలో గ్రూపులను తయారు చేయడం, సెల్ ఫైనాన్స్ నుండి రెగ్యులర్ కు మార్చడం రెగ్యులర్ నుంచి ఇతర వాటికి మార్చడం వంటి ఆరోపణలు ఉన్న వ్యక్తిని తిరిగి విద్యావేతన విభాగంలో తిరిగి నియమించడం పై విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తోందన్నారు. గతంలో కూడా కళాశాలలో అనేక అవకతవకలకు పాల్పడ్డాడని, అధికార దుర్వినియోగం చేశాడని, అనుచిత ప్రవర్తన, ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తిని ఈ ముఖ్యమైన సున్నితమైన విభాగంలో నియమించడం న్యాయబద్ధం కాదన్నారు. ఈ నియామకం విద్యావేతనం విభాగాలలో విద్యార్థుల హక్కులపై, కళాశాల పరిపాలన పై నమ్మకం పై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి తక్షణమే ఆ వ్యక్తిని విద్యావేతన విభాగం నుండి బదిలీ చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ ఐ ఎస్ ఏ) ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు భీమేష్, కమిటీ సభ్యులు ప్రతాప్, రఘు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభం

**పాలనా సౌలభ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు కలెక్టర్ డా. ఏ. సిరి - పంచాయతీ రాజ్ శాఖకు సర్వాధికారాలు౦ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి**

**గ్రామీణాభివృద్ధి బలోపేతానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)**
రాష్ట్రంలో పాలనా సౌలభ్యాన్ని పెంపొందించడంతో పాటు గ్రామీణ స్థాయిలో ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. గురువారం చిత్తూరు నుండి రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

**"ప్రజా సమస్యలకు డివిజన్‌లోనే పరిష్కారం"**

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ, గ్రామస్థాయిలో రోడ్లు, త్రాగునీరు, వీధిదీపాలు వంటి అనేక సమస్యలను ఇప్పటి వరకు జిల్లా కేంద్రానికి వచ్చే వరకు ఆలస్యం అవుతున్నదని, డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాలు ప్రజలకు మరింత సులభతరం చేసేలా పనిచేస్తాయని పేర్కొన్నారు.
కర్నూలు, పత్తికొండ, ఆదోని డివిజన్లలో ఏర్పాటు చేసిన కార్యాలయాల ద్వారా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు సమన్వయంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించగలరన్నారు.

**"పంచాయతీరాజ్ శాఖకు పూర్తి సర్వాధికారాలు"**

**- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీ రాజ్ శాఖకు మరింత శక్తివంతమైన అధికారాలు లభించాయని ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 13,226 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామసభలు నిర్వహించడం చరిత్రలో రికార్డ్ అని పేర్కొన్నారు. గ్రామ సభ తీర్మానాల మేరకు డ్రైనేజ్, రోడ్లు, త్రాగునీరు వంటి పనులకు నిధులు కేటాయించి ప్రభుత్వం దశల వారీగా అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ శాఖ కొత్త శకానికి నాంది పలుకుతోందని అన్నారు. డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ఏర్పాటు వల్ల ప్రజా సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని పేర్కొన్నారు.

**"గ్రామీణాభివృద్ధి బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం"**

**- కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**

కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తెలిపారు.
గ్రామాల్లో సీసీ రోడ్లు, త్రాగునీటి ప్రాజెక్టులు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.
డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభం ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, గ్రామాల అభివృద్ధికి వేగం చేకూరుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాసర్ రెడ్డి, డిపిఓ భాస్కర్, డి.ఎల్.డి.వో రమణారెడ్డి, డ్వామా పీడీ వెంకట రమణయ్య, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం సూర్య ఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి

**కలెక్టర్ డా. ఏ. సిరి**

**రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లపై జీఎస్టీ 18% నుండి 5%కు తగ్గింపు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ యూనిట్లు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)**
పిఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో 1 కోటి గృహాలపై రూఫ్‌టాప్ సౌర వ్యవస్థలను ఏర్పాటు చేయడమే లక్ష్యమని తెలిపారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాలో లక్ష గృహాలను కవర్ చేసేలా లక్ష్యాలను రూపొందించాలని జిల్లా పరిషత్ సీఈఓ, డీఆర్డీఏ, మెప్మా అధికారులకు ఆదేశించారు.
రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు అందిస్తోందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.



సబ్సిడీ వివరాలు
1 కిలోవాట్ సోలార్ ప్యానెల్ – ధర రూ.70,000 – సబ్సిడీ రూ.30,000
2 కిలోవాట్ సోలార్ ప్యానెల్ – ధర రూ.1,40,000 – సబ్సిడీ రూ.60,000
3 కిలోవాట్ సోలార్ ప్యానెల్ – ధర రూ.2,10,000 – సబ్సిడీ రూ.78,000
జీఎస్టీని 18% నుండి 5%కు తగ్గించడం వల్ల యూనిట్ ధర మరింత తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమాచారం ప్రజలకు చేరేలా ప్రచారం చేయాలని అధికారులు సూచించారు.
పిఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 92,469 మంది రిజిస్టర్ అయ్యారని, అందులో
ఎస్సీ, ఎస్టీ కేటగిరీలో – 81,591 మంది
ఇతరులు – 10,878 మందిఉన్నారని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 23,077 గృహాల్లో సోలార్ ప్లాంట్లను మార్చి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.
మోడల్ సోలార్ గ్రామాల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. పెద్దహరివాణం గ్రామంలో అత్యధికంగా ఐదు రూఫ్‌టాప్ సోలార్‌లు ఏర్పాటు చేయడంతో, కేంద్ర ఆర్థిక సహాయంగా రూ.1 కోటి నిధులు అంగన్వాడీలు, వైద్యశాలలు, పాఠశాలలలో సోలార్ స్ట్రీట్ లైట్లు, తాగునీటి సదుపాయాలకు మంజూరు అయ్యాయని వెల్లడించారు.
సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఎల్డిఎం రామచంద్ర రావు, డీఆర్డీఏ పిడి రమణా రెడ్డి, మెప్మా పిడి శ్రీనివాసులు, నెడ్‌క్యాప్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ రవాణాపై కఠిన చర్యలు తీసుకోండి

## ఏఐవైఎఫ్ డిమాండ్

**యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల మాఫియాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని నేతలు స్పష్టం**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)**యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చి వారి భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న గంజాయి, డ్రగ్స్ మాఫియాపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష%-%కార్యదర్శులు ఈ.శ్రీరాములు, కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక సిఆర్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ2024 ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వ కాలంలో గంజాయి, డ్రగ్స్, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా రవాణా అయ్యాయనే ఆరోపణలు కూటమి నాయకులు చేసినప్పటికీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినప్పటికీ మత్తు పదార్థాల నిర్మూలనలో ఎలాంటి కఠిన చర్యలు కనిపించడం లేదని విమర్శించారు. నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడుతున్న కళాకారుడు పెంచలయ్యను హత్య చేయడం, గంజాయి బ్యాచీలు ప్రభుత్వాన్ని కూడా లెక్కచేయని పరిస్థితులకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా గంజాయి విక్రేతలు ఆ పార్టీ పక్షాన చేరి విచ్చలవిడిగా రవాణా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయని, దీనిపై ముఖ్యమంత్రి, హోం మంత్రి వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.
కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను డ్రోన్లతో టార్గెట్ చేస్తూ హతమారుస్తున్నప్పటికీ, దేశంలో ఎక్కడ గంజాయి పండుతుందో, ఎక్కడ సరఫరా అవుతుందో గుర్తించడంలో విఫలమవుతుండటాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. యువతకు ఉద్యోగాలు, అవకాశాలు కల్పించడంలో వైఫల్యం కారణంగా వారిని మత్తు పదార్థాల వైపు నెట్టివేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో చిన్న మీటింగ్ జరిగినా వెంటనే ఇంటెలిజెన్స్ రిపోర్టులు అందుకునే ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ గంజాయి%-% డ్రగ్స్ సరఫరా చేసే నెట్వర్క్‌ను గుర్తించడంలో ఎందుకు విఫలమవుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. ఇంకా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, విద్యార్థులు%-%యువతలో చైతన్యం రేపుతూ మత్తు పదార్థాల వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష%-%కార్యదర్శులు నాగరాజు బిసన్న, నగర నాయకులు చంటి, శివ, అఖిల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# బి క్యాంప్ గర్ల్స్ హై స్కూల్‌లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థినుల ప్రతిజ్ఞ

**మహిళల భద్రత కోసం శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ వినియోగంపై అవగాహన - కర్నూలు పోలీసులు**









**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)**
బాల్యవివాహాల నిర్మూలన కోసమే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'బాల్య వివాహ ముక్త భారత్ %-% 100 రోజుల ప్రణాళిక' లో భాగంగా, కర్నూలు బి క్యాంప్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్‌లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థినులతో పోలీసు అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు ఒక సామాజిక దురాచారమేకాక నేరమని, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, భవిష్యత్ అభివృద్ధిని దెబ్బతీసే ప్రమాదముందని అధికారుల అభిప్రాయం వ్యక్తమైంది.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గురువారం మహిళా పిఎస్ డీఎస్పీ ఎం. ఉపేంద్రబాబు పర్యవేక్షణలో మహిళా పీఎస్ సీఐ శ్రీమతి విజయలక్ష్మీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ బాలిక పాటు ప్రతీ మహిళ శక్తి ఎస్ ఓ ఎస్ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మొబైల్‌ను ఐదు సార్లు షేక్ చేస్తే కంట్రోల్ రూమ్‌కు నేరుగా అలర్ట్ పంపే విధంగా ఈ యాప్ రూపొందించబడిందని, ప్రమాదంలో ఉన్న మహిళల వద్దకు సమీప పోలీసులు 5 నిమిషాల్లో చేరుకునేలా వ్యవస్థ సిద్ధంగా ఉంటుందని అధికారులు వివరించారు. అంతేకాకుండా ఇంటి నుంచే ఫిర్యాదు చేసే సౌలభ్యం కూడా యాప్ ప్రత్యేకత అని తెలిపారు.
బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ మోసాలు, చదువుకు ఉన్న ప్రాముఖ్యతతో పాటు డయల్ 112, 181, చైల్డ్‌లైన్ 1098, కర్నూలు పోలీస్ వాట్సాప్ నంబర్ 7777877700, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 వంటి సేవలపై విద్యార్థినులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో మహిళా పిఎస్ సీఐ శ్రీమతి విజయలక్ష్మీ తో పాటు శక్తి టీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎం. మహబూబ్ ఖాన్, కానిస్టేబుళ్లు ఆర్.కే. నాయక్, చిన్నరాజు, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి ఎం. పద్మశ్రీ, సెక్రటరీ జి. రమ్యశృతి, స్కూల్ హెడ్మాస్టర్, సిబ్బంది, సుమారు 250 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# అపర చాణక్యుడు కొనిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం

**-కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రోశయ్య గారి నాలుగవ వర్ధంతి**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)**మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ స్వర్గీయ కొనిజేటి రోశయ్య అపర చాణక్యుడిగా గుర్తింపబడ్డ మహానుభావులలో ఒకరని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష పేర్కొన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రోశయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోశయ్య 1933 జూలై 4న జన్మించి అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాష్ట్ర మంత్రిగా పదవులు నిర్వహించారని తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక శాఖ మంత్రిగా 15 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అరుదైన ఘనత రోశయ్యదేనని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సునాయాసంగా గట్టెక్కించే తెలివితేటలు, చమత్కారమైన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని జిలానీ భాష పేర్కొన్నారు.
తరువాత మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ మెంబర్ ఎం. సుధాకర్ బాబు ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలకు రోశయ్య చమత్కారంతో సమాధానాలు చెప్పే వాడని, 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రమాదంలో మరణించగా ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని గుర్తుచేశారు. అనంతరం 2019లో తమిళనాడు గవర్నర్‌గా పనిచేసి, 2021 డిసెంబర్ 4న పరమపదించిన రోశయ్య ప్రజాసేవలు చిరస్మరణీయమని అన్నారు.
ఈ కార్యక్రమ ప్రారంభంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్.సి. బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, వసిభాష, సుబ్రహ్మణ్యం, డబ్ల్యూ. సత్యరాజు, మాలిక్ భాష, కేశవ రెడ్డి, అతిఫ్ అలీఖాన్, సలీం తదితర నాయకులు పాల్గొన్నారు.

# కోటిసంతకాల ఉద్యమంలో పాల్గొన్న ఎస్వీ విజయ మనోహరి

**కర్నూలు 50వ వార్డులో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 4)**
రాష్ట్రవ్యాప్తంగా విద్య, వైద్యం, విద్యార్థుల భవిష్యత్తు రక్షణ కోసం జరుగుతున్న కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా కర్నూలు జిల్లా 50వ వార్డులో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ స్టేట్ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి ఎస్వీ విజయ మనోహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ ఎస్.టి.



షేక్ అహ్మద్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ప్రజలు విశేషంగా స్పందిస్తూ పెద్ద సంఖ్యలో పాల్గొనడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు.
ప్రజల హక్కులను కాపాడేందుకు ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పిస్తూ సంతకాలు సేకరించడం అత్యవసరమని ఎస్వీ విజయ మనోహరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమానికి విశేష ఆదరణ లభిస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎస్.టి. షేక్ అహ్మద్, పార్టీ నాయకులు, మహిళా విభాగం నేతలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# "డిసెంబర్ 20 ,21 తేదీల్లో విజయవాడలో జరిగే భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి"

## - బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు.

**పీలేరు 04,డిసెంబర్( రిపబ్లిక్ న్యూస్ )**
భారతీయ అంబేద్కర్ సేన బాస్ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఈనెల 20,21 వ తేదీన విజయవాడ కేంద్రంగా జరిగే బాస్ రాష్ట్ర మహాసభలకు బాస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నేడు పీలేరులో స్థానిక బాస్ కార్యాలయం నందు బాస్ నాయకులు గుండ్లూరు రవీంద్ర అధ్యక్షతన జరిగిన బాస్ ముఖ్య నాయకుల సమావేశానికి బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈనెల 20, 21 తేదీల్లో విజయవాడలో జరుగు రాష్ట్ర మహాసభల విషయంపై బాస్ నాయకులతో చర్చించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూలి అంబేద్కర్ మహానీయుడు స్వప్నించిన కుల నిర్మూలన- స్టేట్ సోషలిజం సాధించడానికి , బౌద్ధ సాంస్కృతిక జీవనం- రాజ్యాధికారం లక్ష్యంగా 2012 డిసెంబర్ 20 తేదీన భారతీయ అంబేద్కర్ సేన ఆవిర్భవించిందని, దేశానికి జాతీయ గీతాన్ని అందించిన మదనపల్లిలో పురుడు పోసుకున్న భారతీయ అంబేద్కర్ సేన ఆనాటి నుంచి నేటి వరకు అంచెలంచలుగా ఎదిగి పలు రాష్ట్రాల్లో విస్తరించి తన పదమూడేళ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసి 14 వసంతంలోకి అడిగిడుతున్న సందర్భంగా బాస్ ఉద్యమ శ్రేణులకు,శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసి , బాస్ భవిష్యత్ పోరాటాలకు ఇంతకు మునుపు అందించిన సహకారం అందించాలని వీరు కోరారు. బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆదేశాల మేరకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, జాతీయ అంబేద్కర్ బ్యాంకు, భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, మూడు సెంట్లు ఇంటి స్థలం- పది లక్షల నిర్మాణ సాయం, సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చెయ్యాలని, బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని, వివిధ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని, బౌద్ధ విహారాలు అను అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి డిసెంబర్ 20వ తేదీ వరకు బాస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించి అవగాహన కల్పించాలని బాస్ శ్రేణులకు వీరు పిలుపునిచ్చారు. డిసెంబర్ 20, 21వ తేదీల్లో విజయవాడలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందని కావున బాస్ ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, గుండ్లూరు రవీంద్ర, దప్పేపల్లి ఆనంద్ కుమార్,పల్లె పోగు హరినాథ్, జనార్ధన్, రాజేంద్ర నాయక్, సురేష్ నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.



# 'మచ్చా' కు సనాతన 'దత్త బంధు' బిరుదు

### దత్త జయంతి సందర్భంగా బిరుదు ప్రధానం చేసిన శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీశ్రీశ్రీ దత్త విజయానందతీర్థ స్వామీజీ

### రూ. లక్ష నగదుతో పాటు జ్ఞాపిక అందజేత

### వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి బిరుదులు ప్రధానం



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లాకు చెందిన సంఘ సేవకులు జర్నలిస్టు ఉద్యమ నాయకులు ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి జర్నలిస్టు, క్రికెటర్ మచ్చా రామలింగారెడ్డికి సనాతన దత్త బంధు బిరుదు వరించింది. గత 30 సంవత్సరాలుగా మచ్చా రామలింగారెడ్డి క్రీడారంగంలో, జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన సేవలకు గాను ఆధ్యాత్మికం రంగంలో దత్తపీఠంకు చేసిన సేవలను గుర్తించి, చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఎంపిక చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేసిన 21 మందికి దత్త జయంతి సందర్భంగా మైసూర్ దత్త పీఠం ఆధ్వర్యంలో సనాతన దత్త బంధు అనే బిరుదు కోసం ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే కర్ణాటక రాష్ట్రం మైసూరులోని నంజనగూడు రోడ్డులో ఉన్న శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో గురువారం అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగానే మీడియా రంగంలో సనాతన దత్త బంధు బిరుదుకు ఎంపికైన మచ్చా రామలింగారెడ్డికి దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీల చేతుల మీదుగా అవార్డును అందజేశారు. రూ.లక్ష నగదుతో పాటు జ్ఞాపికను అందజేసి భవిష్యత్తులో క్రీడారంగంలో మీడియా రంగంలో మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డిని స్వామీజీ ఆశీర్వదించారు.

# జగ్గయ్యపేట అభివృద్ధికి వంద కోట్లు

## చరిత్రలోనే అతిపెద్ద నిధుల కేటాయింపు

### - వచ్చే నెల నుంచే పనుల పర్వం ప్రారంభం: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, డిసెంబర్ 4: (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మున్సిపాలిటీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలోనే రూ.100 కోట్ల 67 లక్షల 41 వేల 317 రూపాయల నిధులు అభివృద్ధి పనుల కోసం మంజూరయ్యాయని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ"జిల్లా మైనింగ్ ఫండ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్, కేంద్రం అమలు చేస్తున్న అమృత్ 2.0, స్వచ్ఛ ఆంధ్ర సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్, 15వ ఆర్థిక సంఘం మొదటి విడత వంటి పథకాల ద్వారా ఈ భారీ నిధులు సమకూరాయి. జగ్గయ్యపేట చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు రావడం ఇదే తొలిసారి. వచ్చే నెల నుంచే యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభిస్తాం" అని చెప్పారు.చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ%'" "పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళిక సిద్ధమైంది. ప్రతి ఇంటికి నల్లా, మెరుగైన రోడ్లు, పరిశుభ్రమైన పరిసరాలు ఇవన్నీ త్వరలోనే నిజం కానున్నాయి" అని పేర్కొన్నారు.ఏం ఏం చేస్తారు? పనుల వివరాలురోడ్లుడ్రైన్లుబ్రిడ్జిలకు భారీ కేటాయింపులు పట్టణంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధి రోడ్లను పూర్తిగా అప్‌గ్రేడ్ చేయడం, వర్షాకాలంలో నీటిమునిగే సమస్యలను అరికట్టేందుకు ఆధునిక డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మించనున్నారు.తాగునీటి సరఫరాలో విప్లవంమిషన్ భగీరథ తరహాలో ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు పైప్‌లైన్‌లను వేయడం, హెడ్‌వాటర్ వర్క్‌ను విస్తరించడం వంటి పనులు చేపడతారని తెలిపారు.ఊర చెరువురూపుదిద్దుకోనుందిఊర చెరువును సుందరీకరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించారు. చెరువు చుట్టూ గ్రీనరీ, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసి పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దుతామని తెలిపారు.వేస్ట్ మేనేజ్‌మెంట్ బలోపేతంరోజూ ఉత్పత్తి అవుతున్న 20 టన్నుల చెత్తను శాస్త్రీయ పద్ధతి లో వర్గీకరణ చేసి ట్రీట్‌మెంట్ చేసే ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఎల్‌ఈడీ స్ట్రీట్‌లైట్లు రాత్రి వేళల్లోనూ పగలంత వెలుగు మున్సిపాలిటీ మొత్తం పరిధిలో ఎల్‌ఈడీ లైటింగ్‌ను పూర్తి స్థాయిలో అమలు చేసి ప్రజల భద్రతను పెంచుతామని పేర్కొన్నారు. "నాణ్యత విషయంలో రాజీ లేదు" ఎమ్మెల్యే "పనులన్నీ పారదర్శకంగా, వేగంగా పూర్తి చేస్తాం. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడం మా ప్రభుత్వ ధ్యేయం" అని ఎమ్మెల్యే తాతయ్య చెప్పారు. పత్రికా సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు అభినందనలు



బహుమతులు పొందిన విద్యార్థులతో మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ తదితరులు

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 04, (రిపబ్లిక్ న్యూస్):**నగరంలోని భాష్యం విద్యాసంస్థల్లో వివిధ తరగతులలో చదువుతున్న విద్యార్థులు క్రీడల పోటీలలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలలో తమ ప్రతిభ పాఠవాలతో గెలుపొందారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, అనంతపురం జిల్లా జెడిఓ రవివర్మ , ప్రిన్సిపల్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సాకేత్ రామ్ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో అద్భుతమైన తన ప్రతిపను చూపి విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో గెలుపొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. చదువుతోపాటు క్రీడలలో కూడా సముచిత స్థానాన్ని కల్పిస్తామని తెలియజేశారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని వాటిని సీరియస్ గా తీసుకోవాల్సిన పనిలేదని తెలిపారు. విద్యార్థులు మెరుగైన మేలుకువలను నేర్చుకోవాలని, అవకాశాలను అందిపుచ్చుకొని క్రీడా రంగాలలో రాణించాలన్నారు. విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనడం వల్ల తమ నైపుణ్యాలని మెరుగు పరచుకోవచ్చని తెలియజేశారు. జాతీయ క్రీడా మహెూత్సవంలో విద్యార్థులు అదరగొట్టారన్నారు. విద్యార్థులు ప్రతిభ చూపడం పట్ల భాష్యం స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రణీత ,అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసంలో యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో యువత మేలుకో కార్యక్రమం







**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 4, ( రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రోజు కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమం, ఈ నెల 9వ తేదీన జరగబోయే యువత మేలుకో కార్యక్రమం సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం అయినా యువతకు నిరుద్యోగ భృతి పథకం అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు.మాయ మాటలు చెప్పే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై యువత తిరగబడే రోజులు ఆసన్నమైందన్నారు. రైతులకు ఇవ్వాల్సిన ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ పంట గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ దౌర్జన్య అరాచక పాలనను ఎండగట్టేందుకు వైసిపి నాయకులు కార్యకర్తలునడుం, బిగించారన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గం వైఎస్ఆర్సీపి నాయకులు, కార్పొరేటర్లు,యువజన విభాగం అధ్యక్షులు,నాయకులు, విద్యార్థులు,కార్యకర్తలు కాటసాని రాంభూపాల్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇరుముడితో అయ్యప్ప సన్నిధానంకి ఎమ్మెల్యే దగ్గుపాటి

### హైదరాబాద్ లోని అయ్యప్ప సన్నిధానంలో ఇరుముడి కార్యక్రమం

### అరుణ్ గురుస్వామి చేతుల మీదగా పడిపూజ కార్యక్రమం

### సన్నిహితులతో కలిసి శబరిమలకు పయనం



**అనంతపురం ఆధ్యాత్మికం, డిసెంబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 25వ సారి ఇరుముడితో అయ్యప్ప సన్నిధానంకు బయలుదేరారు. 41వ రోజుల పాటు నియమనిష్టలతో అయ్యప్ప దీక్షలో ఉన్న ఎమ్మెల్యే హైదరాబాద్ లోని శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో ఇరుముడి తీసుకున్నారు. అరుణ్ గురుస్వామి చేతుల మీద ఈ ఇరుముడి కార్యక్రమం జరిగింది. బుధవారం శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో మహాపడి పూజ ఎంతో వైభవంగా సాగింది. ఎమ్మెల్యే కుటుంబసభ్యులతో పాటు అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, సన్నిహితులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన సన్నిహితులతో కలిసి అయ్యప్ప సన్నిధానంకి బయలుదేరారు. ఇప్పటికే 24సార్లు అయ్యప్ప దీక్ష తీసుకున్న ఎమ్మెల్యే.. ఇప్పుడు 25వ సారి దీక్షలో సన్నిధానంకు వెళ్లారు...

# రేపు 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం

### హెూంగార్డ్స్ సిబ్బంది మానసిక ఉల్లాసం కొరకు వివిధ కార్యక్రమాల ఏర్పాటు






**నంద్యాల క్రైం, డిసెంబరు 4, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని హెూంగార్డ్ లకు రేపు 63వ హెూంగార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా హెూంగార్డ్స్ సిబ్బందికి మానసిక ఉల్లాసం ,శారీరక దృఢత్వం, పని ఒత్తిడిని తగ్గించేందుకు, వ్యూహాత్మక ఆలోచన, త్వరిత ప్రతిస్పందనలు, వ్యక్తిగత లక్ష్యాలు సాధన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించెందుకు వాలీబాల్, 100 మిటర్స్ రన్నింగ్ రేసులు, మ్యూజికల్ చైర్ ఫర్ విమెన్, షార్ట్ పుట్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీల అనంతరం ఈ నెల 6 వ తేది శనివారం జరుగబోయే రైసింగ్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు బాబు,మంజునాథ్ సురేష్ కుమార్, ఆర్.ఎస్.ఐలు ఉమామహేశ్వరరెడ్డి, దాదా పిరయ్య, మనోహర్ లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం.

### నిరుద్యోగ భృతి ఆడబిడ్డ నిధి అమలు ఎప్పుడో.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 4,(పబ్లిక్ న్యూస్):** సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని ఏపి సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కదిరి కోట రవికిరణ్ అన్నారు, ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదన్నారు. ఆ హామీల్లో ప్రధానమైన నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి ఇంకా అమలు కాలేదని తెలిపారు.ఆడబిడ్డ నిధి ఎప్పుడూ అమలవుతుందో చెప్పాలని కదిరి కోట రవికిరణ్ డిమాండ్ చేశారు. వీటిని జనవరి నుంచి ఐనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పారని, అబద్ధాలు చెప్పడం మానుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# తెల్ల రేషన్ కార్డుదారులకు 3కేజీల రాగులు పంపిణీ

### జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 4,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలో గల తెల్లరేషన్ కార్డుదారులకు తెలియజేయునది ఏమనగా డిసెంబర్, 2025 నెల నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థలో బియ్యం, పంచదార తో పాటు రాగులు కూడా ప్రతి కార్డుదారునికి 3 కిలోల బియ్యంకు బదులుగా 3 కేజీల రాగులు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీ కొల్లా బత్తుల కార్తీక్ గారు తెలియజేశారు.ప్రజలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ కార్డుదారులందరకు డిసెంబర్, 2025 కోటాలో బియ్యంకు బదులుగా మూడు కిలోల వరకు ఉచితంగా రాగులు అందించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ వారు తెలియజేశారు, వారి ఆదేశాల మేరకు డిసెంబర్, 2025 నెల కోటాగా ప్రతి రైస్ కార్డు కుటుంబానికి మూడు కిలోల బియ్యంకు బదులుగా మూడు కిలోల రాగులు అందజేయబడుతుంది, జిల్లాలోని ప్రతి రేషన్ దుకాణంలో రాగులు పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, లబ్దిదారులు తమ రేషన్ కార్డులతో సంబంధిత చౌక ధరల దుకాణాలకు వెళ్ళి రాగులు వినియోగించి, ప్రయోజనాలు పొందగలరని జాయింట్ కలెక్టర్ గారు వెల్లడించారు.

# ఉయ్యాలవాడ గ్రామంలో అనధికారికంగా సోలార్ ప్రాజెక్టు కొరకు సంతకాల సేకరణ దుర్మార్గం

### -ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ




**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 4, ( రిపబ్లిక్ న్యూస్)**

గురువారం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో అనధికారికంగా సోలార్ ప్రాజెక్టు కొరకు సంతకాల సేకరణ విషయంపై కార్మిక కర్షక భవన్ కర్నూల్ లో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న ఉయ్యాలవాడ గ్రామ రైతు నాయకులు సురేష్ రెడ్డి మహబూబ్ బాషా రైతులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఉయ్యాలవాడ గ్రామంలో సోలార్ ప్రాజెక్టు పేరుతో 2 వేల ఎకరాలపైగా రైతుల భూములను గ్రీన్కో కంపెనీకి ఇవ్వాలని ప్రయత్నించగా గ్రామ రైతులు ప్రజలు తిరగబడి సోలార్ ప్రాజెక్టు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతు సంఘం అండతో పోరాడారని అన్నారు ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా మేము అధికారంలోకి వస్తే సోలార్ ప్రాజెక్టు రాకుండా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పదేపదే గ్రీన్ కో ప్రాజెక్టుకు భూములను కట్టపెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఓర్వకల్ తాసిల్దార్ పేరుతో గ్రామంలో కొంతమంది అనధికారికంగా గ్రామంలో తిరిగి రైతుల వద్ద సంతకాలు సేకరించడం దుర్మార్గమైన చర్యాని విమర్శించారు, ఓర్వకల్ తాసిల్దార్ విద్యాసాగర్ ని రైతులు కలవగా ఎటువంటి నోటీసులు అధికారికంగా పంపలేదని చెప్పాడని అన్నారు ఇప్పటికైనా ఇలాంటి చర్యలకు పాల్పడడం సరైనది కాదని హెచ్చరించారు ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే అనధికారికంగా సంతకాల సేకరిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి ఎల రాముడు రామకృష్ణ జి చిన్న మద్దిలేటి పాపరాయుడు వెంకటరమణ చంద్రశేఖర్ జి రాజు రైతులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన దివ్యాంగుల సంక్షేమ సంఘం

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు ఇంద్రధనస్సు వరాలు ప్రకటించినందుకు కృతజ్ఞతలు

### ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 4, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంద్రధనస్సు పేరుతో దివ్యాంగులకు ఏడు వరాలు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపేందుకు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, సంఘం కార్యాలయంలో గురువారం అభినందన కార్యక్రమం నిర్వహించారు.నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ,రమణయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ 6000 కు పెంచి దివ్యాంగుల సంక్షేమానికి సహకరించారని, ఇప్పుడు ఇంద్రధనస్సు పేరుతో ప్రత్యేకంగా దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి ఏడు వరాలు ప్రకటించడం హర్షనీయమన్నారు.ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం, స్థానిక సంస్థల్లో,కార్పొరేషన్స్, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధికి నామినేటెడ్ పదవి, ఆర్థిక సబ్సిడీ పథకం,అన్ని క్రీడా కార్యక్రమాలు,టాలెంట్ డెవలప్మెంట్ స్కీములు అందుబాటులో ఉంచుతామని,బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని, బాపట్లలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని,రెసిడెన్షియల్ స్కూల్స్,కాలేజీలు,హాస్టల్స్‌లో యుచదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట పెన్షన్ పంపిణీ చేస్తామని, అన్ని జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' లుఏర్పాటు చేస్తామని,దివ్యాంగులకు అనుకూలమైన, సౌకర్యవంతమైన రాజధానిగా అమరావతిని నిర్మిస్తామని ప్రకటించి దివ్యాంగుల సంక్షేమానికి అభివృద్ధికి బాటలు పరచిన కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు,నంద్యాల లో జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం లో దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రకటించిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం,జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య లతో పాటు సంఘం ప్రధాన కార్యదర్శి రామలింగం,ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,వెంకటరావు, నిర్వాహక కార్యదర్శి మధు కుమార్, కార్యాలయ కార్యదర్శి మధు, కార్యవర్గ సభ్యులు మహాలక్ష్మమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.





**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 4, (రిపబ్లిక్ న్యూస్):** అభివృద్ధి శాఖలను డివిజనల్ స్థాయిలో తీసుకొచ్చి ప్రజలకు త్వరితగతిన సేవలందించడమే ప్రధానంగా డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను ప్రభుత్వం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని రైతు నగర్ లో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ అభివృద్ధి శాఖలను డివిజనల్ స్థాయిలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ పరిపాలనా పరిధిలోకి తీసుకురావడం వలన సేవల అందుబాటు పెరగడమే కాకుండా గ్రామీణాభివృద్ధికి వేగం చేరుతుందన్నారు. ప్రజలకు త్వరితగతిన సేవలు, మెరుగైన పర్యవేక్షణ, పారదర్శకత పెరుగుతాయని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యాలయం ద్వారా మిషన్ విభాగాల మధ్య సమన్వయం బలోపేతం కావడంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు మరింత ప్రభావవంతంగా అమలు కావచ్చని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ స్థాయి అధికారులు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీల అమలులో వేగం పెంచండి

**కౌన్సిల్ కమిటీ సూచనలు**

**పెండింగ్ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 4, (రిపబ్లిక్ న్యూస్):** 2014 నుండి గవర్నమెంట్ అస్యూరెన్సెస్‌కు సంబంధించిన పెండింగ్ పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని లెజిస్లేటివ్ కౌన్సిల్ కమిటీ చైర్మన్ ఇసాక్ భాషా అధికారులను సూచించారు. గురువారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో లెజిస్లేటివ్ కౌన్సిల్ కమిటీ చైర్మన్, సభ్యులు మరియు సంబంధిత విభాగాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కౌన్సిల్ కమిటీ సభ్యులు కావూరు శ్రీనివాస్, ఎం.వి. రామచంద్రారెడ్డి, జాయింట్ సెక్రటరీ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, దేవాదాయ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ కమిటీ చైర్మన్ ఇసాక్ భాషా మాట్లాడుతూ 2014 నుండి గవర్నమెంట్ అస్యూరెన్సెస్‌కు సంబంధించిన పెండింగ్ పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలుగు ప్రాజెక్ట్‌లో భాగమైన వెలుగోడు రిజర్వాయర్ పురోగతి, గతంలో ఇచ్చిన హామీల అమలు ఎంతవరకు జరిగిందనే అంశాలపై సమగ్రంగా చర్చించారు. మైనార్టీ సంక్షేమ శాఖ పరిధిలో షాదీ ఖానాల నిర్మాణం, దుల్హన్ స్కీం ప్రయోజనాల పెంపు రూ.25 వేల నుంచి రూ.50 వేలకు, ప్రస్తుతం రూ.1 లక్షకు పెంచిన తర్వాత అర్హులకు నిధుల విడుదల ఎలా జరుగుతోంది, ఇంకా పెండింగ్‌లో ఉన్న ప్రపోజల్స్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గాలేరి%-%నగరి సుజల స్రవంతి, హంద్రీ%-%నీవా సుజల స్రవంతి పథకాల్లో శాంక్షన్లు, పురోగతి మరియు మిగిలి ఉన్న పనులపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు.శిథిలావస్థలో ఉన్న దేవాలయాలు, కండిషన్స్‌లో ఉన్న దేవాలయాల పునర్నిర్మాణం, కొత్తపల్లి మరియు కొలువుభారతి వద్ద ఉన్న సరస్వతి దేవాలయాల అభివృద్ధి పనులు, రుద్రకోడూరు ఆలయ స్థితి వివరాలు అడిగి తెలుసుకుంటూ ఎండోమెంట్స్ శాఖ ఈ పనులకు రూ.2.70 కోట్లు మంజూరు చేసినట్లు, వాటి అమలు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అందుతున్న నిధుల వినియోగంపై, ఒంటిమిట్ట దేవాలయం అభివృద్ధి అంశంపైనా చర్చించడం జరిగిందని చెప్పారు. అన్ని విభాగాల నుంచి సమగ్ర నివేదికలు సేకరించి కౌన్సిల్‌కు పంపించి, పూర్తయిన హామీలను కౌన్సిల్‌లో క్లియర్ చేసే చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ దేవాదాయ శాఖ పరిధిలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. మున్సిపల్ విభాగానికి సంబంధించి స్లాటెడ్ హౌసింగ్ కోసం అవసరమైన పట్టణాల్లో స్థలాల గుర్తింపు, పాడైపోయిన నిర్మాణాల మరమ్మతులు, కొత్త స్లాటెడ్ హౌసెస్ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్టు తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖలో వన్ లాక్ స్కీం అమలు కోసం మార్గదర్శకాలు వచ్చిన వెంటనే జిల్లాలో అమలు కార్యక్రమాలు ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. వాటర్ రిసోర్సెస్ విభాగంలో పెండింగ్ పనుల వివరాలు ప్రభుత్వంతో పంచుకుని త్వరితగతిన పూర్తి చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# మహానందిలో ఎమ్మెల్సీల పూజలు

**మహానంది, డిసెంబర్ 4, (రిపబ్లిక్ న్యూస్)**
మహానందీశ్వర స్వామి సన్నిధిలో కడప, పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీలు ఎంవీ రామచంద్రారెడ్డి, కవురు శ్రీనివాస్ గురువారం పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఏఈఓ మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు శ్రీ మహానందీశ్వర స్వామి, శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం



వారికి స్థానిక కళ్యాణ మండపంలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.





రఘువీరా టవర్ లైన్లో వేయని ఇనుప విద్యుత్ పోళ్లు. -ఏ డి సి సి బ్యాంక్ లైన్లో మాత్రమే వెలుగుతున్న వీధిలైట్లు.



మెహ్ ఫిల్ ఎదురుగా వెలుతురు లేక చీకటి కమ్ముకున్న దృశ్యం

# చీకటిలో నగరం...!

## బోర్డుల వెలుతురులో ప్రయాణం



నామ టవర్ ఎదురుగా ఉన్న రోడ్లో చీకటిని తలపిస్తున్న దృశ్యం

- అధికారుల నిర్లక్ష్యమా ... లేక నిధులు కాజేతనా
- ఏ డి సి సి లైన్ లో విద్యుత్ పోళ్ళు అమర్చారు
- విద్యుత్ పోళ్లను రఘువీరా సైడ్ మరిచారు
- నగరపాలక సంస్థ అధికారులారా ఆ నిధులెక్కడ
- క్లాక్ టవర్ నుంచి సప్తగిరి వరకు కనిపించని విద్యుత్ పోళ్ళు

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం అర్బన్ పరిధిలో స్థానిక క్లాక్ టవర్ సర్కిల్ నుంచి రఘువీరా టవర్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు నగరపాలక సంస్థ నిర్మించాల్సినటువంటి ఇనుప విద్యుత్ ఫోల్లను అమర్చకుండా ఉండడంతో అటువైపు వెలుతురు లేక చీకటిలోనే వాహనదారులు ప్రయాణం చేయాల్సి వస్తోంది. స్థానిక సప్తగిరి సర్కిల్ నుంచి నామ టవర్ మీదుగా క్లాక్ టవర్ వరకు ఇనుప విద్యుత్ ఫోల్లను నిర్మించారు. అందులో భాగంగా కార్పొరేషన్ అధికారులు విద్యుత్ ఫోల్ల లను అమర్చి నగర ప్రజలకు తోడ్పాటు కావాల్సి ఉంది. దాదాపుగా 14 నుంచి 18 ఇనుప విద్యుత్ పోల్లను అధికారులు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇవేవీ చేపట్టకుండా అసలు విద్యుత్ ఫోల్ల లను అమర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. వాహనదారుల వాహనాలకు ఉన్న లైట్ల వెలుతురులోనే క్లాక్ టవర్ నుంచి రఘువీరా టవర్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు ప్రయాణాల్ని కొనసాగిస్తున్నారు. నగరం విద్యుత్ వెలుగులలో ఉండాల్సిన బాధ్యతను కార్పొరేషన్ అధికారులు మరిచారు. అయితే నగరాభివృద్ధిలో అధికారులు ఇనుప విద్యుత్ పోళ్ళను వేయకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై మరి ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. దాదాపు 14 నుంచి 18 ఇనుప విద్యుత్ పోళ్ల మొత్తాన్ని కాజేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సరే ఆ 18 ఇనుప విద్యుత్ పోళ్ల మొత్తాన్ని కా చేయలేదు అనుకుందాం.

మరి వేయాల్సిన ఇనుప విద్యుత్ పోళ్ళు మొత్తం ఎక్కడున్నాయి. ఆ పోళ్ళ లకు సంబంధించిన కరెంటు తీగలు మొత్తం ఎక్కడున్నాయి. వీటికి కార్పొరేషన్ అధికారుల దగ్గర సమాధానం ఉందా.... లేదనే అర్థమవుతుంది. సమాధానం ఉంటే విద్యుత్ పోళ్ళను అమర్చి నగర అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యం అయ్యే వాళ్ళు. గత వైసీపీ ప్రభుత్వంలో క్లాక్ టవర్ నుంచి టిటిసి వరకు ఐరన్ ఫ్లవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రారంభోత్సవం చేసిన గత ప్రభుత్వ అధికారులు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపుగా 18 నెలలు గడుస్తున్నప్పటికీ ఇనుప విద్యుత్ ఫోల్లను ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసం. అంటే నగర ప్రజలు చీకటిలోనే ప్రయాణం చేయాలా ... బాధ్యతగా ఉండాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. చీకటిలో వాహనదారులు ప్రయాణాలు చేస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు జరగరాని సంఘటన ఏదైనా జరిగితే ... వీటికి బాధ్యత కార్పొరేషన్ అధికారులేనా ....

### నగర ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం

క్లాక్ టవర్ నుంచి సప్తగిరి వరకు ఇనుప విద్యుత్ పోళ్ల నిర్మాణం చేపట్టే వాటి కొరకు జెసిబిలతో కరెంటు తీగల పైపు లైన్ కాలువను తవ్వాల్సి ఉంది. అధికారులు విద్యుత్ పోళ్లను నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారా లేక వాటిని నిధులను కాజేశారా అర్థం కాని పరిస్థితి నగర కార్పొరేషన్ లో ఏర్పడింది. విద్యుత్ లైట్లు మరమ్మత్తులను చూసే అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై నగర ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలకు గురవుతున్నామనేసి వాహనదారులు వాపోతున్నారు. నగరంలో కొన్ని ఆటోలకు లైట్లు లేక కార్పొరేషన్ వేసిన లైట్ల వెలుతురులోనే ప్రయాణం కొనసాగిస్తున్నారు. వీధుల గుండా మెయిన్ రోడ్లలోకి వచ్చే ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వీధుల మలుపులలో చీకటి ఉండడం వల్ల వాహనదారులు నెమ్మదిగా వెళ్లి మలుపుని అధిగమించిన తరువాతనే ప్రయాణం చేయాల్సి ఉంది. అందులో భాగంగా విద్యుత్ వెలుతురు లేకపోవడంతోవాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎవరి బిజీ లో వారు ప్రయాణాలు కొనసాగిస్తూ ఉన్నప్పటికీ కొందరు వాహనదారులు చీకటిలో ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలు జరిగితే వాటి రిపేరీ మరమ్మత్తుల కోసం అధిక ఖర్చవుతుంది అని ఆటో వాహనదారులు కొందరు తెలుపుతున్నారు.

### కమలానగర్ లోకి తిరిగే మలుపులు ప్రమాదకరం

నగరంలో వేల సంఖ్యలో వాహనదారులు ప్రయాణం చేస్తున్నప్పటికీ చీకటిలో ప్రయాణిస్తున్నామనే ధ్యాసమరిచారు. క్లాక్ టవర్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ వెలుతురులో ఊరగాయల మార్కెట్లోకి వెళుతున్నామని వాహనదారులుతెలుపుతున్నారు. పెట్రోల్ బంక్ మలుపు నుంచి కాస్త మారుతి లాడ్జ్ ముందుకు వెళితే చీకటి ఉండడంతో కమలానగర్ లోకి తిరిగే మలుపులు ప్రమాదకరంగా మారాయని పలువురు వాహనదారులు వాపోతున్నారు.కమలానగర్ లో నుంచి ఎదురుగా వాహనాలు వస్తుండడంతో ఏ క్షణంలోనైనా ప్రమాదం జరగవచ్చు అని కొందరు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.క్లాక్ టవర్ నుంచి ప్రధాన రహదారి గుండా సప్తగిరి కూడలికి వెళ్లే దారిలో కమలానగర్లోకి కొన్ని వీధుల రోడ్లు మలుపులు ఉన్నాయి. ఏకంగా వాటిలో ప్రధాన రహదారిలోకి ద్విచక్ర వాహనాలు, ఆటో వాహనదారులు కమలానగర్ నుంచి తిరిగి మెయిన్ రోడ్ లోకి ప్రవేశిస్తుంటాయి. అందులో భాగంగా ఎవరు ఎలా డ్రైవింగ్ చేస్తారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

### నగరాభివృద్ధిలో అధికారులు దృష్టి సారించండి

దారి పొడవునా చీకటే అయితే కాంప్లెక్స్ లకు ఉన్న బోర్డుల వెలుతురులో నగర ప్రజలు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.విద్యుత్తు లైట్లు వేయాల్సిన అధికారులు నిద్ర మత్తు వదలడం లేదు. బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.గత వైసిపి ప్రభుత్వం విద్యుత్ లైట్ లను వేయడంలో మరిచిందో మరి అధికారులు మరిచారో ఏంటో. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా నగరాభివృద్ధిలో అధికారులు దృష్టి సారించకపోవడాన్ని నగర ప్రజలు తప్పుబడుతున్నారు. విధులను నిర్వర్తించాల్సిన అధికారులు కార్యాలయాలకు పరిమితమవుతున్నారు.

ఫీల్డ్ లో పనిచేయాల్సిన సిబ్బంది అధికారుల ఆదేశాల కొరకు వేచి చూస్తున్నారు. నిష్పక్షపాతంగా పనిచేసే అధికారులు ఉన్నప్పటికీ వారి మాటలను పై అధికారులు భేఖాతరు చేస్తున్నారు. ఉన్నత అధికారు చేయరు, కింది సిబ్బందిని చేయనీయరు. కొందరు అధికారులు పని దొంగలుగా మారారు. చేసేవాళ్లను చేయనీరు, చేస్తున్న వారిని ప్రోత్సహించరు ఇదే తంతు నగరపాలక సంస్థలో కొనసాగుతోంది. ఏది ఏమైనాప్పటికీ నగర ప్రధాన రహదారిలో ఏర్పాటు చేయాల్సిన ఇనుప విద్యుత్ ఫోల్ల ను అమర్చి నగరాభివృద్ధిలో తోడ్పాటు కావాలని అధికారులను నగర ప్రజలు కోరుకుంటున్నారు. ఏళ్ల తరబడి చీకటిలోనే ప్రయాణం చేయాల్సి వస్తోందని ప్రమాదాలకు గురైనప్పుడు అధికారులు బాధ్యత వహిస్తారా అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు మాత్రమే ఇనుప విద్యుత్ పోళ్లను అమర్చి మరోవైపు ఎందుకు మరిచారో అధికారులకే ఆ విషయం తెలుసని ఇంకొందరు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి నగరంలో ఇనుప విద్యుత్ ఫోల్ల ను ఏర్పాటు చేయాలని నగర ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

---

## ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 4, (రిపబ్లిక్ న్యూస్):** ఆసుపత్రి పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ సానుకూల ప్రజా దృక్పథం, సీజనల్ వ్యాధులు, వైద్య ఆరోగ్య శాఖ ప్రాధాన్యత అంశాలు, వరి సేకరణ, ఎరువుల సరఫరా, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డిఆర్ఓ రాము నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేసి అధిక నిధులు ఖర్చు చేస్తోందని జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలందించాలన్నారు.వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. జిల్లాలో మలేరియా డెంగు వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తిని కట్టడికి వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు వివరించి దిశ నిర్దేశం చేశారు.

---

## మంత్రి ఎన్. ఎం.డి.ఫరూక్ చొరవతో కుందూ బ్రిడ్జి పై నూతన రోడ్డు నిర్మాణం.

### ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఫిరోజ్,ఫయాజ్.

### 20 లక్షలతో నిర్మాణం పూర్తి.

### -హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 4,(రిపబ్లిక్ న్యూస్):** ఎన్నికలు వస్తేనే ప్రజలకు రాజకీయ నాయకులు గెలుపుకోసం వాగ్దానాలు గుప్పిస్తారు.రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరచిపోవడం సహజమే.ఎన్నికల సమయంలో ఫరూక్,ఆయన కుమారులు ఫిరోజ్,ఫయాజ్ లు కుందూ బ్రిడ్జి పై గుంతలు పడి ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్డు ను నూతనంగా నిర్మిస్తామని వాగ్దానం చేశారు.కొద్దిగా ఆలస్యం అయినా పేపర్ రోడ్డు లేకుండా మంచి నాణ్యత కలిగిన రోడ్డు ను 20 లక్షలు ఖర్చు పెట్టి పూర్తిచేయడంతో ప్రజలు హర్షిస్తున్నారు.వివరాల్లోకి వెళితే రాణి,మహారాణి థియేటర్ నుంచి కుందూ బ్రిడ్జి పై నుంచి ఎస్సార్ బిసి,నందమూరి నగర్,వైఎస్సార్ నగర్ తదితర గ్రామాలకు ఇదే రహదారి.గత 20 ఏళ్ళుగా ఆ బ్రిడ్జి పై రోడ్డు గుంతలు పడడం,రైలింగ్ దెబ్బతినడంతో ప్రజలు వెళ్లాలంటేనే ఇబ్బందులు పడేవారు.వర్షాకాలంలో బ్రిడ్జి పై నుంచి వరద నీరు పారడంతో ప్రజలు ఇబ్బందులు పడేవారు.ఎన్నికల ముందు ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు మాకు ఏమివద్దు ఈ బ్రిడ్జిపై నూతన రోడ్డు,రైలింగ్ వేయాలని కోరారు.ఎన్నికల్లో ఫరూక్ ఘన విజయం సాధించడంతో కాసింత ఆలస్యం అయినా నాణ్యతతో రోడ్డు నిర్మాణ పనులు చేయాలని నిచ్చయించుకున్నారు.అధికారులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు.వెంటనే 20 లక్షల నిధులు మంజూరు చేయించారు.బ్రిడ్జి పై ఉన్న గుంతలను జెసిబి తో పూర్తిగా చదును చేయించారు.ఈ పనులను మంత్రి కుమారులు ఫిరోజ్,ఫయాజ్ లు పరిశీలించారు.రోడ్డు పనులు ప్రారంభం కావడంతో నాణ్యత గా రోడ్డు పనులు సాగాలని మంత్రి కుమారులు ఫిరోజ్, ఫయాజ్ లు అక్కడే ఉండి రోడ్డు పనులు పర్యవేక్షించారు.రోడ్డు పని నిర్వహిస్తుండడంతో రెండు రోజులు ప్రజలకు ఆటంకం కలిగినా ఇన్నేళ్లు పడ్డ బాధలు రోడ్డు పూర్తయిన తర్వాత ప్రజలు మరచిపోయారు.బ్రిడ్జి వద్ద నుంచి పెట్రోల్ బంక్ వరకు గతంలో గుంతలు,గుంతలు ఉండేవి.ప్రస్తుతం బ్రిడ్జి వద్ద నుంచి పెట్రోల్ బంక్ వరకు నాణ్యతతో రోడ్డు



వేయడంతో మంత్రి ఫరూక్,ఆయన కుమారులు ఫిరోజ్, ఫయాజ్ లకు ధన్యవాదాలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడ్డామని గతంలో పేపర్ లాంటి రోడ్డు వేయడంతో వర్షాలకు యదా విధిగా మారిపోయిందని,ఆలస్యం అయినా నాణ్యతతో రోడ్డు వేశారని ప్రజలు పేర్కొంటున్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# తీన్మార్ మల్లన్నని కలిసిన మాజీ వి.ఒ.ఎ సరిత

**మల్లాపూర్ డిసెంబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన మాజీ వి.ఒ.ఎ సరిత తనకు జరిగిన అన్యాయం గురించి ఈరోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్నని హైదరాబాదులోని వారి పార్టీ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా సరిత తను చేసిన నిరాహార దీక్ష గురించి, అధికార పార్టీకి చెందిన మాజీ యంపిటిసి గడ్డం శ్రీనివాస్ రెడ్డి తనకు చేసిన అన్యాయం గురించి తీన్మార్ మల్లన్నకు వివరించారు. ఇట్టి విషయం మీద తీన్మార్ మల్లన్న స్పందిస్తూ ఒక బి.సి బిడ్డకు జరిగిన అన్యాయం మీద ఆవేదన వెల్లిబుచ్చారు. బి.సి మహిళ సరితకు న్యాయం జరిగేవరకు విడిచిపెట్టె ప్రసక్తి లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరితకు తిరిగి పోస్టింగ్ ఇవ్వాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సరితకు న్యాయం జరగకపోతే అవసరమైతే తాను కూడా వేల మందితో వచ్చి దీక్ష శిభిరంలో సరితకు మద్దతుగా కూర్చుంటానని బి.సి బిడ్డకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని హామి ఇచ్చారు.





# భూపతి పూర్ లో విజేత యూత్ నూతన కార్యవర్గ ఎన్నిక

**రాయికల్ పట్టణం, డిసెంబర్ 04, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో విజేత యూత్ స్పోర్ట్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకోన్నారుఈ ఎన్నికలొ అధ్యక్షులుగా మామిడాల నాగరాజు ఉపాధ్యక్షులుగా ఏనుగు రాజారెడ్డి, కార్యదర్శిగా చిట్టెటి ప్రతాప్ రెడ్డి కోశాధికారిగా చిట్టేటి రఘునందన్ రెడ్డిలను కార్యవర్గ సభ్యులుగా ఎల్లాల నాగరాజు గుండోజి నరేష్, వెంకట్ రెడ్డి రంజిత్ సంకోజి శేఖర్ బాలసాని సంతోష్ లను ముఖ్య సలహాదారులుగా మంగళారపు ఆనంద్, ఎలేటి శ్రీనివాస్ రెడ్డి,గుర్రం మహేందర్ కోమటిరెడ్డి కృష్ణారెడ్డిలను ఎన్నుకున్నారుఅధ్యక్షులు నాగరాజ్ మాట్లాడుతూ సభ్యుల సమన్వయముతో యూత్ అభివృధి చేస్తానని అన్నారునూతన కార్యవవర్గానికి యూత్ సభ్యులు శు భాకాంక్షలు తెలిపారు




# రాయికల్ మండల గ్రామ పంచాయతీల ఎన్నికలల్లో సర్పంచ్ లు గా 140వార్డ్ మెంబర్లగా 568నామినేషన్లు

**-ంరాయికల్ మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి వెల్లడి**

**రాయికల్ పట్టణం,డిసెంబర్ 04, ( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీల ఎన్నికలలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం గ్రామపంచాయతీ ఎన్నికల్లోనామినేషన్ వేయడం నవంబర్ 30నుండి డిసెంబర్ 2 వరకు నామినేషన్లకు చివరి తేదీమండలం లొ 32గ్రామ సర్పంచ్లకు 276వార్డ్లకుగాను ఎన్నికల ప్రక్రియ మండల వ్యాప్తంగా వార్డ్ మెంబర్లుగా 598పోటీ చేయగా 30 మంది నామినేషన్లు సరిగా లేనందుకు వాటిని నినామినేషన్లను అధికారులు లు తిరస్కరించారు సర్పంచులుగా 205 మంది సర్పంచ్గా పోటీ లొ ఉండగా 65 మంది స్క్రూటింగ్లొ నామినేషన్ రద్దు చేయడం జరిగింది వార్డు మెంబర్లుగా 598 నామినేషన్లా లో 30 మంది నామినేషన్లు రద్దు చేయడం జరిగింది కేవలం 568 మంది మాత్రమే ఎన్నికలబారి లో ఉన్నారు సర్పంచిగా 205 నామినేషన్ దాఖలు చేయగా 65 మంది నామినేషన్లు రద్దు చేయడం జరిగింది
మిగిలిన 140 మంది సర్పంచ్లా గా బారి లో వుంటారు అలాగే నామినేషన్లు ఉపస%శీ%హరణ ఆరో తేదీ మూడు గంటల సమయం వరకు ఉంటుందని మ%శీ%డలా ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి తెలిపారు



# జగిత్యాల పట్టణం కొత్త బస్టాండు నుండి నర్సింగ్ కళాశాల వరకు కోటి తొమురికి కాలువకు.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శంకుస్థాపన

**రాయికల్ పట్టణం, డిసెంబర్04, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్ నుండి నర్సింగ్ కళాశాల రోడ్డులో కోటి రూపాయలతో డ్రైనేజీ 20వ వార్డులో 20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డిఈ ఆనంద్ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్,అడువల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్లు అనుమల్ల కృష్ణ హరి, శ్రీలత రామ్మోహన్రావు, జంబర్తి రాజ్ కుమార్,మహేందర్,మున్సిపల్ సిబ్బంది పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల నియోజకవర్గం నుండి చర్లపల్లి గొండుగుడెం 2 గ్రామాల సర్పంచ్లుఏకగ్రీవము

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సర్పంచులను పాలకవర్గాలను శాలువాలతో సత్కారం**

**రాయికల్ పట్టణం డిసెంబర్ 04, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మండలం చర్లపల్లి, బీర్పూర్ మండలం గోండు గూడెం గ్రామాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ పూర్తయి సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులకు ఒక్కో నామినేషన్ రాగా నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు జగిత్యాలలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన పాలకవర్గం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో చర్ల పల్లి గోండు గూడెం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ లు వనిత ఆనంద్,దీపకల్పన రామచంద్రం ఉప సర్పంచ్ లు దుమాల సుమన్, పెంద్రం సీతారం,వార్డు సభ్యులు, కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు మాజీ సర్పంచ్ లు దుమాల తిరుపతి నరేందర్ తదితరులు పాల్గొన్నారు




# దళిత డ్రైవర్ల పై దాడులు ప్రభుత్వానికి పట్టవా ?

**-= దళిత డ్రైవర్ పై దాడి చేసిన అధికారిని కఠినంగా శిక్షించాలి**

**-ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కురిసెంగ వేణు డిమాండ్**

**రాయికల్ పట్టణం,డిసెంబర్ 04, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం చట్టాలపై సమగ్ర అవగాహన కలిగిన అధికారులే నిర్లక్ష్యంతో తప్పులు చేస్తుంటే వారి ప్రోత్సాహంతో కిందిస్థాయి అధికారులు రాయికల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోఅనగా వార్డు అధికారి విధులు నిర్వహిస్తున్న ఫయాజ్ అనే అధికారి పై అధికారుల అండదండతో చేస్తున్న విధులతోపాటు అదనంగా కమిషనర్ వాహన చోదకుడిక మున్సిపల్ కార్యాలయం సందులో వాహనాన్ని క్రాసుగా నిలిపినందుకు ప్రైవేట్ పాఠశాల డ్రైవర్ కాక బండిని సరిగా నిలుచుండ పెట్టమనడంతో ఇగో హర్ట్ అయిన అధికారి మునిసిపల్ కమిషనర్ డ్రైవర్ గా దగ్గర ఉన్నా అనే అహంభావంతో ఎవడ్రా నీకు అసభ్య పదజాలంతో దూషిస్తూ దళిత డ్రైవర్ అయినా జంగిల్ సుదర్శన్ పై దాడికి దిగడం జరిగింది కాగా జంగిలి సుదర్శన్ ఇచ్చిన పిటిషన్ తనకున్న అండబలంతో అధికారిక హోదాతో కామన్ పిటిషన్ గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సుదర్శన్ తిరిగి జిల్లా విజిలెన్స్ అండ్ మారేటరీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా కురిసింగ వేణు మాట్లాడుతూ దళితులపై దాడులు ప్రభుత్వ అధికారులకు పట్టవా తమకు సమస్యలు వస్తే అధికారులకు విన్నపించాల్సిన పరిస్థితిలో అధికారులు ఇలాంటి పొరపాట్లు చేస్తే సర్దిద్దేది ఎవరని ఎలాంటి పరిస్థితిలో ఏ విధినిలో ఉన్న అధికారి ఆ వీధి మాత్రమే నిర్వహించాలని వేరే విధులు నిర్వహిస్తే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయని ఇకనుండి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే సంఘటిత స్థలంలో విచారణ జరిపించి సదరు అధికారిపై అధికారిక చర్య తీసుకోవాలని కోరారు అధికారులు ఆలోచించి తమ విచక్షణ అధికారులు వినియోగించి ఇలాంటి దాడులను ఏ సెక్షన్ కిందికి పరిగనిస్తారో తేల్చాలని లేనిపక్షంలో ఎస్పీ కలెక్టర్ డీఎస్పీ పై అధికారులకు ఈ సందర్భంగా హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో తోటి సంఘం రాష్ట్ర నాయకులు ఆత్రం రవీందర్ స్థానిక డ్రైవర్లు పాల్గొన్నారు





# ఇటిక్యాలలో దత్త పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం

**రాయికల్ పట్టణం డిసెంబర్ 04, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో దత్త పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు పూజలు పంతులు శివశంకర శర్మ ఘనంగా నిర్వహించారుమహిళలందరూ తమ కుటుంబము పిల్లలు అందరు బాగుండాలని ఆ సాయిబాబాను వేడుకున్నారు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారుఅనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అందరికీ అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భరత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు నారాయణ గౌడ్, నీరటి శ్రీనివాస్, సురగంటి నాగిరెడ్డి, అనుపురం లింబాద్రిగౌడ్, సామల్ల మధు, చంద్రకంటి రవీందర్, బద్ద%శీ% మహేందర్, బొమ్మన ముత్తన్న, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణ వేణి కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా నేవీ దినోత్సవం




**తాండూరు, డిసెంబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో గురువారం నేవీ దినోత్సవం ను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో నేవీ డే నీ జరుపుకున్నారు. నేవీ దళాలు చేసే ప్రదర్శనలు విద్యార్థులు వేషధారణలో వేసి ప్రదర్శనలు ఇచ్చారు. ఆలాగే విద్యార్థులు పట్టణంలో పలు వీధుల గుండా నౌకాదలాల దుస్తులు ధరించి ర్యాలీ నిర్వహించారు .అనంతరం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకుని డీఎస్పీ నర్సింగ్ యాదయ్యకు విద్యార్థులు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ దేశ రక్షణలో నేవీ దళాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. వారి సేవలు ఎంతో గర్వకారణమన్నారు.నేవీ దళాలు అందిస్తున్న సేవలను చాటేందుకు విద్యార్థులు చేస్తున్న కృషిని, ప్రదర్శనలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్‌లు పాఠశాల, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.








## రాయికల్ లో కంటి ఆపరేషన్లు సేవ చేయడానికి
# లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక





**రాయికల్ పట్టణం డిసెంబర్ 04, ( రిపబ్లిక్ న్యూస్)**
సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు
రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం, కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 157 మందికి కంటి పరీక్షలు చేయగా 34మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహ తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారులయన్స్ క్లబ్ సుమారు 2943 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొడ్డం అంజిరెడ్డికోశాధికారి బెక్కం తిరుపతి,డయాబెటిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య,డిసీలు మ్యాకల రమేష్,కాటి పెల్లి రామ్ రెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,కొమ్ముల ఆదిరెడ్డి,దాసరి గంగాధర్, కట్కా%శీ% కళ్యాణ్,గంట్యాల ప్రవీణ్,కనపర్తి శ్రీనివాస్,గ్రామీణ వైద్యులు మండలోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ అయ్యప్ప స్వామి దేవాలయంలో
# గురుదత్త జయంతి వేడుకలు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 04, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో శ్రీమతి చిన్నమనేని నివేదిత కృష్ణారావు సాయప్ప చారి టబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో వైదిక నిర్వహణ బ్రహ్మశ్రీ మునుగోటి సత్యనారాయణ శర్మ శ్రీ సాయి సుధీర్ శర్మ మహా మహిమాన్విత క్షేత్రమై భక్తుల యొక్క వాంఛితార్థములను శీఘ్రముగా నెరవేరుస్తూ అభినవ శబరిమల గా వెలుగొందుతున్న రాయికల్ అయ్యప్ప దేవాలయంలో ఉదయం 9 గంటలకు విశేష ఆరాధన మహోత్సవం, సాయంత్రం ఏడు గంటలకు దత్త పల్లకి సేవ శ్రీ గురుదత్త జయంతి వేడుకలు ఘనంగా జరిపారు, ఇట్టి కార్యక్రమంలో గురు స్వాములు స్వాములు భక్తులందరూ కలిసి గురుదత్త సేవలో పాల్గొన్నారు





# నందిగామ నియోజకవర్గం - ఐతవరం గ్రామంలో నూతన DDO కార్యాలయానికి శుభారంభం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ నియోజకవర్గంలోని ఐతవరం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన DDO (డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీస్) కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కలెక్టర్ లక్ష్మీశ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ: "దేశ ప్రగతికి పల్లెలే పట్టుకొమ్మలు" అనే మహాత్మా గాంధీజీ మాటలను ఆదర్శంగా తీసుకుని, గ్రామీణ పరిపాలనను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు వేగవంతమైన సేవలను అందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి %ఱ% పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఈ నూతన కార్యాలయాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందుకు వారికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గత ప్రభుత్వంలో అమల్లో ఉన్న క్లస్టర్ విధానాన్ని రద్దు చేయడం ద్వారా గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పించబడిందని, దీతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే కాకుండా పరిపాలన వేగవంతం అవుతుందని వివరించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా ఈ కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పవన్ వ్యాఖ్యలను వక్రీకరణ- ఖండనలో జనసేన

## తెలంగాణ - ఆంధ్ర బంధం దెబ్బతీయద్దని రమాదేవి హెచ్చరిక



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, డిసెంబరు 4: (రిపబ్లిక్ న్యూస్)** రాజోలు సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను కొంతమంది తెలంగాణ నాయకులు తప్పుగా అర్థం చేసుకొని, రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త దుర్గా మల్లేశ్వర స్వామి వారి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ తంబళ్లపల్లి రమాదేవి స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ మాటల ఉద్దేశాన్ని దుర్వినియోగం చేయడం సరైనది కాదని ఆమె అన్నారు. వరదలతో నష్టపోయిన రైతులను ఓదార్చే క్రమంలో, వారి బాధను తగ్గించేందుకు మాత్రమే పవన్ కళ్యాణ్ 'దిష్టి' అనే పదాన్ని ఉపయోగించారని, దాన్ని తెలంగాణ ప్రజలపై విమర్శగా చూపడం పూర్తిగా తప్పుడు అన్వయమని రమాదేవి పేర్కొన్నారు. "ఏ ప్రాంతాన్ని గాని, ఏ రాష్ట్రాన్ని గాని పవన్ కళ్యాణ్ విమర్శించలేదు. ఆయన వ్యాఖ్యలను మొత్తం తెలంగాణ ప్రజలకు విస్తరించడం దుర్మార్గం. ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల మధ్యున్న అన్యదమ్ముల బంధాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీయకూడదు" అని తేల్చిచెప్పారు. రాజకీయ వేదికపై చెప్పిన మాటలను వ్యక్తిగతంగా తీసుకోవడం సమంజసం కాదని ఆమె అన్నారు. "రెండు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగాలి, అభివృద్ధి పథంలో సహకారం అవసరం" అని రమాదేవి పేర్కొన్నారు.

# రోశయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## నందిగామలో ఆర్యవైశ్య సంఘం పూలమాలలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామలో మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘన నివాళులు అర్పించారు. సంఘం జిల్లా నాయకుడు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో నందిగామ వాసవీ మార్కెట్ జంక్షన్ వద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ, "చిన్న వయసు లోనే రాజకీయాల్లో ప్రవేశించి, గ్రామస్థాయి నుంచి ఆర్థికశాఖ మంత్రి, ముఖ్యమంత్రి, గవర్నర్ హోదాలకు ఎదిగి ప్రజలకు సేవలందించిన మహామనిషి రోశయ్య. విలువలకు ప్రధాన్య మిస్తూ, బహుముఖ ప్రజ్ఞతో ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు," అని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పబ్బతి జనార్ధనరావు, వల్ల గాంధీ, కేశేపల్లి వాసు, మురిశెట్టి చైతన్య, సముద్రాల సురేష్ బాబు, చలపాటి పార్థ, రంగా శ్రీనివాసరావు, కేశేపల్లి అంజనేయులు, కొప్పు నాగేశ్వరరావు, మారం సత్యనారాయణ, యేచూరి సత్యం, మహంకాళి పవన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ మున్సిపాలిటీలో రిటైర్/మరణమైన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలి: సీఐటీయూ విజ్ఞప్తి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ: సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.గోపాల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కమిషనర్ వద్ద వినతిపత్రం సమర్పించారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, మంచినీటి సరఫరా, ఎలక్ట్రికల్, డ్రైవర్ వంటి విభాగాల్లో దశాబ్దాలుగా పనిచేసిన కార్మికులు తగిన గుర్తింపు లేకుండా రిటైర్మెంట్ పొందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

గత నెలలో వయసు కారణంగా 5 మంది కార్మికులు రిటైర్ అయ్యారు, అలాగే మరో 5 మంది మున్సిపల్ కార్మికులు విధుల్లో ఉండగా మరణించారు. కె.గోపాల్ తెలిపారు, "రిటైర్ అయిన మరియు మరణించిన కార్మికుల కుటుంబాల్లో కనీసం ఒకరికి ఉద్యోగం కల్పించాలి. మున్సిపల్ కార్మికుల రిటైర్మెంట్ వయసును 62 సంవత్సరాలకు పెంచాలి. దీనికి చర్యలు తీసుకోకపోతే, సమ్మె, ఆందోళన లకు సిద్ధంగా ఉంటాం." ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు దాసవరపు సైదా, మాణిక్యం, రాజారావు, ప్రసాదు, నాగరాజు, బూసి, రుతమ్మ పాల్గొన్నారు.

# "నందిగామలో రైతుల పత్తి కొనుగోళ్లలో ఘనత మొండి తోక జగన్ మోహన్ రావు కు పునర్విద్య!"

## తంగిరాల సౌమ్య చొరవతో 20,059 క్వింటాల పత్తి కొనుగోలు, రైతులకు 15.47 కోట్లు లబ్ధి

## మాజీ ఎమ్మెల్యే విమర్శలకు కూటమి ప్రభుత్వం ప్రతికూలం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మార్కెట్ యార్డ్‌లో రైతులు తెచ్చిన ప్రతి క్వింటా పత్తి కొనుగోలు చేయబడింది. ప్రస్తుత ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేతృత్వంలో 20,059.04 క్వింటాల పత్తి %జఙ×% ద్వారా కొనుగోలు చేయబడినట్లు అధికారికంగా వెల్లడైంది. ఈ కొనుగోలు ద్వారా రైతులకు ?15,47,11,799 (పదిహేను కోట్ల 47 లక్షల 11 వేల 799) రూపాయలు లబ్ధి పొందాయి. ఇదే సమయంలో, మాజీ ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావు, మార్కెట్ యార్డ్ పై తప్పుడు ఆరోపణలు చేశారు. కానీ నందిగామ %గాఖీఐ% రికార్డుల ప్రకారం, 2022–23 సంవత్సరం లో ఆయన ప్రభుత్వం కేవలం 6,209.85 క్వింటాల పత్తి మాత్రమే కొనుగోలు చేయగలిగింది. తంగిరాల సౌమ్య ప్రయత్నంతో రాబోయే శనివారం, ఆదివారం రోజుల్లో ప్రతి బయ్యర్ల రైతుల ఇంటికి వెళ్లి పత్తిని కొనుగోలు చేయనున్నారు, రైతుల పట్ల కూటమి ప్రభుత్వ ధ్యేయం కొనసాగుతుంది. అలాగే, నందిగామలో యూరియా సరఫరా కూడా ఎం.ఆర్.పి ధరలకు అందించడం ద్వారా బ్లాక్ మార్కెట్ నియంత్రణలో ఘనత చూపించబడింది. ప్రకటనలో, రైతుల సమస్యలకు సమాధానం ఇవ్వకుండా రాజకీయంగా డ్రామా చేస్తున్నారని, మాజీ ఎమ్మెల్యేపై నిందలు సూచించారు.

# వడ్డేశ్వరంలో డిసెంబర్18 నుంచి రాష్ట్ర యువజనోత్సవాలు

## యువతలో నైపుణ్యాల వెలికితీతే యువ-2025 లక్ష్యం : కమిషనర్ భరణి




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)** యువతలో నిక్షిప్తమైన ప్రతిభను వెలికితీయడమే రాష్ట్ర యువజనోత్సవం యువ%-% 2025 ప్రధాన లక్ష్యమని యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి తెలిపారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలోని శాప్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఆమె పాత్రికేయుల సమావేశం లో మాట్లాడారు. డిసెంబరు 18,19,20 తేదీల్లో గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలను "యూత్ ఫర్ స్వర్ణాంధ్ర" థీమ్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ థీమ్ యువత ఆలోచనలు, సృజనాత్మకత, ప్రతిభ రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి జిల్లా స్థాయి విజేతలు పాల్గొంటారని, మొత్తం 700 మందికి పైగా యువత రాష్ట్ర స్థాయి పోటీల్లో పోటీ పడనిస్తున్నారని తెలిపారు. 1529 ఏళ్ల మధ్య వయస్సు కలిగినవారికి పోటీలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించినవారిని జాతీయ యువజనోత్సవం2026లో పాల్గొనడానికి పంపుతామని వెల్లడించారు. భారత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జానపద నృత్యం, జానపద గానం, పెయింటింగ్, ప్రకటన రచన, కవితా రచన, కథా రచన, ఆవిష్కరణసైన్స్ మేళా వంటి ఏడు విభాగాల్లో పోటీలు జరుగుతాయని వివరించారు. విజేతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలతో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. ఈవెంట్‌లో గ్రాండ్ కార్నివల్ పరేడ్, ప్యానెల్ డిస్కషన్లు, యూత్ కాన్, యూత్ ఇంపాక్ట్ ల్యాబ్స్ నిర్వహిస్తామని, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఢిల్లీ పోలీస్ నిపుణులు, వైద్యులు, సివిల్ సర్వెంట్స్, సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్స్ పాల్గొంటారని ఆమె వివరించారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు అసోసియేషన్లు, %NSS%, స్వచ్ఛంధ సంస్థలు, కమ్యూనిటీ ఆర్గనైజేషన్లు కూడా భాగస్వామ్యం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన డిజిటల్ మారథాన్ ఫైనల్స్, బహుమతి కార్యక్రమం కూడా మహోత్సవంలో జరుగుతుందని చెప్పారు. యువత "స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో, వికసిత్ భారత్ నిర్మాణంలో ఇంటెలెక్చువల్ వారియర్స్‌గా తీర్చి దిద్దుకోవాలి" అని రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారని కమిషనర్ భరణి తెలిపారు. అనంతరం యువ2025 ఈవెంట్ కర్టెన్‌రైజర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఏపీ యూత్ సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సీఈవోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ ప్రీమియర్ షో క్యాన్సిల్

## యధావిధిగా నేడు సినిమా విడుదల

**హైదరాబాద్, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)** అఖండ 2 ప్రీమియర్స్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న బాలకృష్ణ అభిమానులకు సినిమా టీమ్ షాకింగ్ న్యూస్ చెప్పింది. ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్‌తో సినిమా ప్రారంభించాలని అనుకున్నారు. కానీ, చివరి నిమిషంలో టెక్నికల్ ఇష్యూస్ కారణంగా సినిమా ప్రీమియర్స్ క్యాన్సిల్ చేసినట్లుగా సినిమా టీమ్ ప్రకటించింది. 'ఈరోజు వేయాల్సిన అఖండ ప్రీమియర్స్ టెక్నికల్ ఇష్యూస్ వల్ల క్యాన్సిల్ అయ్యాయి. మేము సినిమా షో వేయడానికి చాలా ప్రయత్నించాం, కానీ కొన్ని మా చేతుల్లో లేకుండా పోయాయి. సారీ ఫర్ ది ఇన్‌కన్వీనియన్స్' అంటూ సంస్థ 14 రీల్స్ ప్లస్ అధికారిక ట్విట్టర్ ఖాతా నుంచి పోస్ట్ పెట్టింది. నిజానికి, అమెరికా సహా ఇండియాలో కూడా ప్రీమియర్స్ పెద్ద ఎత్తున ప్రదర్శించాలని ఎ+-లాన్ చేశారు. కానీ, టెక్నికల్ ఇష్యూస్ కారణంగా ఇప్పుడు ఆ ప్రీమియర్స్ ప్రదర్శన నిలిపివేస్తున్నట్లు సినిమా టీమ్ అధికారికంగా ప్రకటించింది. అయితే ఓవర్సీస్ రిప్యూస్ మాత్రం యధావిధిగా పడనున్నాయని ప్రకటించారు. సినిమా రేపు ఉదయం యధావిధిగా రిలీజ్ అవుతుందని పేర్కొంది.

# కారు టైరు పేలి వ్యక్తి మృతి

## మృతుడు హైదరాబాద్ వాసిగా గుర్తింపు

**చీరాల, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)** బంధువుల తరపు అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాద సంఘటన బాపట్ల జిల్లా కారంచేడు, చీరాల నూతన జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన మనోహర్ రాజు తన సోదరుడు నిరీక్షణ రాజు, మిత్రుడు జాన్ సన్ తో కలిసి చీరాల మండలం వాడరేవులో మృతి చెందిన బంధువును పరామర్శించేందుకు కారులో బయలుదేరారు. కారంచేడు సమీపానికి చేరుకోవడంతో వారి ప్రయాణిస్తున్న కారుకు ఒక్కసారిగా టైరు పేలిపోయింది. దీంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి గాల్లో పల్టీలు కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో సీటుబెల్ట్ పెట్టుకున్నప్పటికీ మనోహర్ రాజు (45) తలకు తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన సోదరుడు నిరీక్షణ రాజు, జాన్ సన్‌కి గాయాలయ్యాయి. విషయం గమనించిన స్థానికులు అంబులెన్స్‌కి, పోలీసులకి సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఘటనాస్థలాన్ని పరిశీలించి పోస్టు మార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కారంచేడు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు హైదరాబాదులో టీవీ 9 విలేకరి అని తెలిసింది. కాగా గాయపడిన ఇద్దరిని చీరాల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరామర్శకు బయలుదేరిన కుటుంబంపై మృత్యువు మరోసారి విరుచుకుపడడంతో బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# సర్ ప్రక్రియ కోసం అదనపు సిబ్బంది

## రాష్ట్రాలకు సుప్రీం కీలక సూచన


**న్యూఢిల్లీ, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సుప్రీం కోర్టు ఆయా రాష్ట్రాలకు సూచించింది. ఈ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పలువురు బీఎల్‌వోలు అనారోగ్యానికి గురి కావడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు కీలక సూచనలు చేసింది. బీఎల్‌వోల పని గంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్‌వోలపై బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్‌వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరఫు న్యాయవాది వాదించారు. ఈ నేపథ్యంలో కొన్ని సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఎల్‌వోలపై పని ఒత్తిడిని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించడాన్ని రాష్ట్రాలు పరిగణించొచ్చని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

ఎస్ఐఆర్ కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపైనే ఉంది. అవసరమైతే వారి సంఖ్య పెంచొచ్చని సుప్రీం కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

------------

# ఉద్యోగాల పేరిట ఎర

## సైబర్ క్రైమ్ ఉచ్చులో దింపడం -మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు



**హైదరాబాద్, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)** నిరుద్యోగులే వారి టార్గెట్.. విదేశాల్లో మంచి ఉద్యోగం అని చెబుతారు.. లక్షల్లో జీతం, అన్ని రకాల సౌకర్యాలుంటాయని నమ్మబలుకుతారు. విదేశాలకు పంపిస్తారు.. విదేశాల్లో ఉద్యోగం అని ఎన్నో ఆశలతో వెళ్లిన నిరుద్యోగులకు చేయకూడని పనులన్నీ చేయిస్తారు. విదేశీ ఉద్యోగం పేరుతో సైబర్ క్రైమ్ కాల్ సెంటర్లకు నిరుద్యోగ యువతను పంపుతున్న మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు అయింది. నిరుద్యోగ యువతను ఆకర్షించి మోసాలకు పాల్పడుతున్న సైబర్ క్రైం ఏజెంట్ల గ్యాంగ్ ను పోలీసులు పట్టుకున్నారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి అక్కడ సైబర్ క్రైం చేయిస్తున్న ఏజెంట్ల గ్యాంగ్ ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఉద్యోగాల పేరుతో యువతను మియన్మార్, థాయ్‌లాండ్‌కు తరలిస్తున్న హైదరాబాద్, విశాఖపట్నం, మైసూర్ కు చెందిన ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి ఈ గ్యాంగ్ పై పలు కేసులు నమోదు చేశారు. విదేశీ ఉద్యోగాల పేరుతో పొంచివున్న ప్రమాదంపై యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

------------

# సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా !

డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)
గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఎపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది. కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు.





ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వాటి మూలాలను గుర్తించి నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షం లోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. తాజాగా నెల్లూరు ఘటన దీనికి పరాకాష్టగా చూడాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దారుణంకాక మరోటి కాదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకుల ను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కామాక్షి తమ కాలనీకి రావద్దంటూ స్థానికులు నిర్ణయం చేశారు. దీంతో, కక్ష పెంచుకున్న జేమ్స్ మరికొందరితో కలిసి పెంచలయ్య ను హత్య చేశారని స్థానికులు చెబుతున్నారు. గంజాయిని అమ్మవద్దంటే చంపేస్తారా? అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వస్తే వారే దీనిపై పోరాడుతారు. వారే సమాచారం ఇస్తారు. ఇక తెలంగాణలోనూ ఇటీవల ఈగిల్ టీమ్ దాడులు పెంచింది. పెద్ద ఎత్తున దాడులు చేస్తూనే ఉంది. ఇటీవల ఢిల్లీలో కూడా దాడులు చేసింది. అయినా మత్తు మాఫియాదే పైచేయి అవుతోంది. దీనిని కఠినంగా అణచివేయాలి. అందకు చిత్తశుద్దితో కృషి చేయాలి. రవాణా జరుగుతున్న తీరును గుర్తించి మాటువేయాలి. విశాఖ నుంచి గంజాయి సరఫరా అవుతోంది. భద్రాచలం ఏజెన్సీ నుంచి కూడా వస్తోంది. ఈ రెండు ప్రాంతాల్లో గజాయి తోటలను ధ్వంసం చేస్తూ పోవాలి. అప్పుడే కొంతలో కొంతయినా విజయం సాధించవచ్చు.

# సాధారణ స్థితికి చేరుకుంటున్నాం

## విమానాల అంతరాయాన్ని సరిదిద్దుతున్నాం -ఇండిగో విమానయాన సంస్థ తాజా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)
: దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో ప్రయాణ సేవల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతున్నది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. నవంబర్‌లో ఏకంగా 1,232 సర్వీసులను రద్దు చేసినట్లు డీజీసీఏ ప్రకటించింది. అంతేకాదు, కేవలం గడిచిన రెండు రోజుల వ్యవధిలోనే వందలాది విమానాలను సంస్థ రద్దు చేసింది. ఢిల్లీ, ముంబై,హైదరాబాద్ సహా ఇతర పట్టణాలకు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో సంక్షోభం తలెత్తింది. మరోవైపు విమానాల రద్దు, ఆలస్యంపై ఇండిగో సంస్థ స్పందించింది. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపింది. క్రమంగా తమ విమానాలు పునరుద్ధరించ నున్నామని వెల్లడించింది. విమానాల రద్దు కారణంగా ప్రభావితమైన ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. 48 గంటల్లో తమ కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని తెలిపింది. ఈ మేరకు గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసింది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలు, ఎయిర్‌పోర్టులలో రద్దీ వంటి కారణాలు విమానాల రద్దుకు దారితీస్తున్నాయి. గత రెండు రోజుల్లోనే ఏకంగా 250 నుంచి 300 విమానాలను సంస్థ రద్దు చేసింది. ఈ కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో




సంక్షోభం ఏర్పడింది. విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేలాది మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయి దిక్కుతోచని స్థితిలో ఆందోళన చెందుతున్నారు. ఎయిర్‌పోర్ట్స్ వద్ద భారీ క్యూలు దర్శనమిస్తున్నాయి. విమానాలు రద్దు కావడంతో ప్రముఖ ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరింది. అదే సమయంలో తాజా పరిస్థితిపై ప్రయాణికులు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో విమానాశ్రయాలలో ప్రయాణికులు ఆగ్రహంతో సిబ్బందిని నిలదీస్తున్న దఅశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. ప్రధాని నరేంద్ర మోడీ, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును ట్యాగ్ చేస్తూ పలువురు నెటిజన్లు ఎక్స్ వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 7 గంటలకు పైగా చిక్కుకుపోయిన ఓ ప్రయాణికుడు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో తీవ్ర గందరగోళం తలెత్తినట్లు ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు 12 గంటలకు పైగా ఎటువంటి కన్ఫర్మేషన్ లేకుండా పడిగాపులు పడుతున్నారని, ఇండిగో సిబ్బంది అబద్దాలు చెబుతూ జలగల్లా పీడిస్తున్నారని విమర్శించారు.
సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలు, ఎయిర్‌పోర్టులలో రద్దీ వంటి కారణాలు విమానాల రద్దుకు దారితీస్తున్నాయి. సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో విమానాశ్రయాలలో ప్రయాణికులు ఆగ్రహంతో సిబ్బందిని నిలదీస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ పనితీరును డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) బుధవారం ప్రశ్నించింది. నవంబర్‌లో 1,232 విమానాలు రద్దవడంతోపాటు విమానాల రాకపోకల సమయాల్లో జాప్యం జరిగింది. ఈ పరిస్థితిపై దర్యాప్తు చేస్తున్నట్లు డీజీసీఏ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రయాణికులకు జరుగుతున్న అసౌకర్యాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు చేపట్టవలసిన చర్యల గురించి ఇండిగోతో కలిసి మదింపు చేస్తున్నట్లు తెలిపింది.

# చురుకుగా జైషే ఉగ్రవాద కూటమి

## జోరుగా మహిళల రిక్రూట్‌మెంట్ -500లకే గంటపాటు శిక్షణ



ఇస్లామాబాద్, డడిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే తన కార్యకలాపాలను విస్తరించేందుకు మహిళలతో ఏర్పాటు చేసిన ఉగ్రవాద గ్రూప్ చురుకుగా పనిచేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దీనికి మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని ఆ సంస్థ ప్రకటించుకుంది. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ మహిళా గ్రూపుకు నేతృత్వం వహిస్తున్నారు. 'జమాతుల్-ముమినాత్'పేరుతో ఓ ప్రత్యేక యూనిట్‌ను తయారు చేస్తున్నది. అయితే, కొద్ది వారాల వ్యవధిలోనే వేల సంఖ్యలో మహిళల్ని ఆకర్షించి నట్లు తేలింది. ఈ విషయాన్ని స్వయంగా మసూద్ అజారే సోషల్ మీడియా వేదికగా వెల్లడించడం గమనార్హం. ఉగ్రవాద సంస్థ మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోందని జైష్ చీఫ్ మసూద్ అజార్ అందులో పేర్కొన్నారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 'జైషే మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోంది. చాలా తక్కువ సమయంలోనే 5,000 మందికిపైగా మహిళలు చేరారు. ఇదంతా అల్లా దయ వల్లే జరిగింది. చాలా మంది సోదరీమణులు నియామకం పొందిన వెంటనే తమ మానస్థిక స్థితిమారిపోయినట్లు చెబుతున్నారు. జీవిత లక్ష్యాన్ని గ్రహించినట్లు చెప్పారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి జిల్లాకు ఒక ముంటాజియా (మేనేజర్) ఉంటారు' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, పలు నివేదికల ప్రకారం.. జమాతుల్-ముమినాత్ కోసం నియామక డ్రైవ్ ఈ ఏడాది అక్టోబర్ 8న జైషే ప్రధాన కార్యాలయం మర్కజ్ ఉస్మాన్-ఓ-అలీలో ప్రారంభమైంది. ఈ డ్రైవ్‌లో భాగంగా పాక్‌లోని బహవల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లి నుంచి మహిళలను ఉగ్రవాద సంస్థలోకి చేర్చుకున్నారు. ఈ సంస్థ రూ.500 ఫీజుతో 40 నిమిషాలు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తూ.. మహిళల్ని ఉగ్రవాదం వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఐఎస్ఐఎస్, హమాస్, ఎల్‌టీటీఈ తరహాలో ఫిదాయిన్ (ఆత్మాహుతి) దాడులు నిర్వహించడానికి ఈ మహిళలతో ఉగ్రవాద బ్రిగేడ్‌లను ఏర్పాటు చేయడమే ఈ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది.

-------------

# అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్

## 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు

## యండ్రాయిలో గ్రామసభలో రైతులతో ముఖాముఖిలో నారాయణ



పల్నాడు, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)అమరావతి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమరావతి మండలం యండ్రాయిలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. రెండో విడతలో అమరావతి మండలంలో నాలుగు గ్రామాలకు చెందిన రైతుల నుంచి అధికారులు భూమిని సేకరించనున్నారు. ముందుగా యండ్రాయి గ్రామంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను అధికారులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అమరావతి కోసం యండ్రాయి రైతు నంబూరి బలరాం 4 ఎకరాల భూమిని ఇచ్చారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో మంత్రి నారాయణకు పొలం పత్రాలను రైతు నంబూరి అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ విమర్శించారు. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు ఇచ్చి మళ్లీ రాజధాని పనులు ప్రారంభించే సమయానికి వర్షాలు ముంచెత్తాయని తెలిపారు. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, ఇంటర్నేషనల్ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని అన్నారు. రెండో విడతలో రైతులు ఇచ్చే 7000 పైగా ఎకరాల భూముల్లో 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. గతంలో భూ సమీకరణ సమయంలో రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని.. ఇక్కడ కూడా ఏడాది కాలంలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భూ సమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

# నేవీ డే సందర్భంగా మోడీ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)భారత నేవీ డే సందర్భంగా ప్రధాని మోడీ నావికాదళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ' భారత నావికాదళంలోని సిబ్బంది అందరికి నావికాదళ దినోత్సవ శు భాకాంక్షలు. మన నావికాదళం అసాధారణ ధైర్యం, దృఢ సంకల్పానికి పర్యాయపదం. వారు మన తీరాలను కాపాడుతారు. మన సముద్ర ప్రయోజనాలను కాపాడుతారు. ఇటీవలి సంవత్సరాలలో, మన నావికాదళం స్వావలంబన, ఆధునీకరణపై దృష్టి పెట్టింది. ఇది మన భద్రతను మెరుగుపరిచింది.' అని పోస్టులో పేర్కొన్నారు.

# భారత్ రూపాయి పతనం

## విదేశాల నుంచి ఎన్నారైల డబ్బు బదిలీలు



న్యూఢిల్లీ, డిసెంబర్4 : (రిపబ్లిక్ న్యూస్)
రూపాయి ధర పడిపోవడంతో గల్ఫ్ నుంచి ఎన్నారైలు స్వదేశానికి భారీగా డబ్బులు పంపిస్తున్నారు. ఒక దిర్హమ్‌తో పోలిస్తే భారత కరెన్సీ విలువ ప్రస్తుతం 24.5 రూపాయలుగా ఉంది. కొన్ని రోజులుగా అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతోన్న నేపథ్యంలో దిర్హమ్‌లను మార్చుకున్నప్పుడు తమకు సాధారణం కంటే ఎక్కువ ఇండియన్ కరెన్సీ లభిస్తుందని యూఏఈలో నివసిస్తోన్న భారతీయులు చెబుతున్నారని ఓ మీడియా కథనం పేర్కొంది. దీంతో అక్కడ పనిచేస్తున్న భారతీయులు తమ దేశంలో ఉన్న కుటుంబాలకు డబ్బులు బదలాయింపు చేస్తున్నారు. ఈ క్రమంలో గల్ఫ్ దేశం యూఏఈ నుంచి నగదు ప్రవాహం భారీగా పెరిగింది. రూపాయి పతనం వేళ అక్కడ ఉన్న భారతీయుల నుంచి రెమిటెన్స్‌లు మూడు రెట్లు పెరిగినట్లు ఖలీజ్ టైమ్స్ కథనం వెల్లడించింది. యూఏఈ దిర్హమ్‌తో పోలిస్తే రూపాయి పడిపోతుండటంతో స్వదేశానికి డబ్బు పంపించడానికి ఇదే సరైన సమయమని ఎన్ఆర్ఐలు భావిస్తున్నారని పేర్కొంది. దాంతో ఈ అవకాశాన్ని వదులుకో కూడదని భావిస్తున్న భారతీయులు కొందరు ఎక్కువ మొత్తంలో నగదును స్వదేశానికి పంపిస్తున్నారని వెల్లడించింది. ఇదిలాఉంటే.. భారత్-అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో ఒక దశలో మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడిపోయి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. ఈ క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, రూపాయి విలువ 90.70-91 మార్క్‌ను తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటంతో, డాలర్లకుగిరాకీ పెరిగి రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటం రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది.



# చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజం

## నటి రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య

చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (ం÷ఖబరజా ఐబీపజీస), టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.

# మనశంకరవరప్రసాద్ నుంచి మరో పాట

## 8న విడుదలకు చిత్రబృందం సన్నాహాలు

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవర ప్రసాద్' చిత్రం నుంచి తాజాగా రెండో పాట విడుదల తేదీ ఖరారైంది. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'మీసాల పిల్ల' భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం తదుపరి పాట అప్‌డేట్‌తో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. 'శశిరేఖ' అనే పేరుతో రాబోతున్న ఈ రెండో పాట డిసెంబర్ 8న విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ పాటకు సంబంధించిన ప్రోమో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.






# ప్రముఖ నిర్మాత శరవణన్ మృతి

## నివాళి అర్పించిన పలువురు ప్రముఖులు



ప్రముఖ కోలీవుడ్ నిర్మాత, ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత ఏవీఎం శరవణన్ (85) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ్, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో శరవణన్ పలు హిట్ చిత్రాలను నిర్మించి గుర్తింపుతెచ్చుకున్నారు. ఏవీఎం బ్యానర్‌పై మొత్తం 300 సినిమాలకు పైగా నిర్మించారు. తెలుగులో 'సంసారం ఒక చదరంగం', 'ఆ ఒక్కటీ అడక్కు', 'మెరుపు కలలు', 'జెమిని', 'శివాజీ' వంటి సినిమాలను అందించారు. శరవణన్ మృతితో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖులు ఆయనకు నివాళు లర్పిస్తున్నారు. ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత శరవణన్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తూ నటుడు సూర్య భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, రజనీకాంత్, సూర్య తండ్రి శివకుమార్ తదితరులు నిర్మాత భౌతిక కాయానికి నివాళులర్పించారు. సూర్య నటించిన 'పెరళగన్' (సుందరాంగుడు), 'వీడొక్కడే' తదితర చిత్రాలు ఏవీఎం ప్రొడక్షన్స్‌లోనే తెరకెక్కాయి. శరవణన్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. శరవణన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తాను చిన్న వయసులో.. శరవణన్‌ను కలిశానని, ఏవీఎం స్టూడియోస్‌లో ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని విశాల్ గుర్తుచేసుకున్నారు.


# బాహుబలి కోసం జపాన్‌కు ప్రభాస్

## స్పిరిట్ షూట్‌కు తాత్కాలిక బ్రేక్

గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.

-----------





# ఇళయారాజాతో 50 లక్షలతో మైత్రీ

మైత్రీ మూవీ మేకర్స్ సినిమాలలో ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా పాటల వినియోగానికి సంబంధించి కొన్నిరోజులుగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వివాదం ఎట్టకేలకు పరిష్కారమైనట్లు తెలుస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమ సినిమాలైన 'డ్యూడ్' మరియు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాలలో ఇళయరాజా పాటలను ఉపయోగించినందుకు గాను, ఆయనకు రూ.50 లక్షలు చెల్లించడానికి అంగీకరించినట్లు సమాచారం. ఈ చెల్లింపుతో ఆయా సినిమాల్లో ఇళయరాజా సంగీతాన్ని ఉపయోగించడానికి మైత్రీ మూవీస్ సంస్థకు అధికారిక హక్కులు లభించినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మైత్రీ మూవీ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అందరి చూపు 'అఖండ 2' పైనే..



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'అఖండ 2: తాండవం' మరికొన్ని గంటల్లో థియేటర్లలోకి రానుంది. ఈరోజు రాత్రి నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానుండగా, రేపు ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రం బాలకృష్ణ కెరీర్‌లో తొలి పాన్-ఇండియా సినిమా కావడంతో ఇండస్ట్రీ వర్గాల్లో, ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.గతంలో వచ్చిన 'అఖండ' మొదటి భాగం కేవలం తెలుగులోనే విడుదలై సంచలన విజయం సాధించింది. ముఖ్యంగా హిందీ డబ్బింగ్ వెర్షన్ యూట్యూబ్‌లో కోట్లాది వ్యూస్ సాధించడంతో 'అఖండ 2'ను హిందీతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల చేస్తున్నారు. ఉత్తరాది ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు బాలయ్య స్వయంగా హిందీలో డబ్బింగ్ చెప్పడం, బాలీవుడ్ నటులను భాగం చేయడం వంటి ప్రత్యేక వ్యూహాలను అనుసరించారు. ముంబైలో ప్రమోషన్స్ నిర్వహించడం, భారీ హోర్డింగులు ఏర్పాటు చేయడం ద్వారా హిందీ మార్కెట్‌లో మంచి బజ్ క్రియేట్ చేశారు.
సనాతన ధర్మం, శివతత్వం, అఘోరాల నేపథ్యంతో వస్తున్న ఈ చిత్రం ఇటీవల హిందీలో విజయం సాధించిన 'కాంతార 2', 'మహావతార్ నరసింహ' వంటి చిత్రాల కోవలోకి వస్తుంది. ఈ ఆధ్యాత్మిక అంశాలు ఉత్తరాది ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతాయని చిత్రబృందం నమ్ముతోంది.

# ఉదయ్‌పూర్‌లో రష్మిక-విజయ్‌ల డెస్టినేషన్ వెడ్డింగ్

## పెళ్లి ఎప్పుడో ఇప్పుడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక

టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరఫున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

